ప్రజాశక్తి
గురువారం 23 అక్టోబర్ 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

జోరు వాన

- ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భారీవర్షాలు
- కొత్తపట్నం మండలంలో అత్యధికంగా 124. మి.మీ.లు
- రెండ్రోజుల్లోనే జిల్లా సగటు వర్షపాతం 53 మి.మీ.లు
- ప్రస్తుతం పంటలకు నష్టం లేదని తేల్చిన వ్యవసాయశాఖ

శింగరాయకొండ మండలం, ఊళ్లపాలెం సముద్ర తీరంలో ఎగసిపడుతున్న అలలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో, బాపట్ల జిల్లా

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. రెండ్రోజులుగా వర్షాలు పడుతుండటంతో లోతట్టు ప్రాంతాల్లో జనజీవనానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. తాగునీరు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు కలుగుతున్నాయి. మంగళ, బుధవారాల్లో ప్రకాశం జిల్లా సగటు వర్షపాతం 53 మి.మీ.లుగా నమోదైంది. బుధవారం మధ్యాహ్నం రెండు గంటల వరకూ నమోదైన వర్షపాతం పరిశీలిస్తే.. కొత్తపట్నం మండలంలో అత్యధికంగా 124 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. ఒంగోలు పట్టణంలో 107.8 మి.మీ.లు, ఒంగోలు రూరల్ 107.3, శింగరాయకొండ 106 మి.మీ.లు, ▶ 2లో

సిఎస్‌పురం మండలం, భైరవకోనలో పరవళ్లు తొక్కుతున్న జలపాతం

శింగరాయకొండ మండలం, ఊళ్లపాలెంలో అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ రాజాబాబు

బాపట్ల జిల్లా, పర్చూరులో నీటమునిగిన పొలాలు

నేటి నుండి పాఠశాలల్లో ప్రత్యేక ఆధార్ శిబిరాలు: డిఇఒ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని ఎంపిక చేసిన పాఠశాలలో అక్టోబర్ 23 నుండి 30 వరకు ఉచిత ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి అత్తోట కిరణ్‌కుమార్ తెలిపారు. బుధవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం విద్యార్థుల బయోమెట్రిక్ అప్డేషన్‌ను తప్పనిసరిగా చేయడంతో ఈ ప్రక్రియ చేపట్టామన్నారు. జిల్లాలోని అందరు ఎంఇఒలు తమ పరిధిలోని అన్ని మేనేజ్‌మెంట్ల ప్రధానోపాధ్యాయులకు ఈ ప్రత్యేక ఆధార్ శిబిరాల గురించి వెంటనే తెలియజేయాలన్నారు. ఏ ఒక్క విద్యార్థి ఆధార్ లేకుండా ఉండకూడదని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ఆర్‌ఆర్ ప్యాకేజీలో లోపాలు లేకుండా చర్యలు

▲ 8లో

అద్దంకిని 'ప్రకాశం'లో కలిపేందుకు

ప్రతిపాదనలు సిద్ధం చేయండి

సిసిఎల్ఎ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా నుంచి అద్దంకిని ప్రకాశం జిల్లాలో మిళితం చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిసిఎల్ఎ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి చెప్పారు. వివిధ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని అమరావతి నుంచి సి.సి.ఎల్.ఏ. ముఖ్య కార్యదర్శి బుధవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ కూడా హాజరయ్యారు. అద్దంకి ప్రాంత సరిహద్దులు నిర్ణయిస్తూ.. సమగ్ర నివేదికను రెండు రోజుల్లో పంపాలని సిసిఎల్ఏ ముఖ్య కార్యదర్శి సూచించారు. ప్రస్తుతం బాపట్ల జిల్లా సరిహద్దులు, అద్దంకిని విడదీసే అంశంపై సాధ్యాసాధ్యాలను వివరిస్తూ నివేదిక

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ వినోద్‌కుమార్

ఇవ్వాలన్నారు. అద్దంకిని విడదీస్తే బాపట్ల జిల్లా సరిహద్దులు, తదితర వివరాలపై సమగ్ర నివేదికను పంపాలన్నారు. ఈ నెల 26వ తేదీ వరకు బాపట్ల జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందన్నారు. అతి భారీ వర్షాలు కురుస్తాయనే హెచ్చరికలతో యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలన్నారు. వాతావరణ శాఖ నుంచి హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రాజెక్టుల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్‌లో నమోదైన ప్రతి అర్జీని గడువులోగా పరిష్కరించాలన్నారు. తదుపరి న్యాయం జరిగిన అంశాలపై అర్జీదారుడికి లిఖిత పూర్వకంగా ధ్రువీకరణ పత్రం ఇవ్వాలన్నారు. గహాల లేఅవుట్ లలో ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించి, అందరికీ ఇల్లు విధానంలో అర్హులైన వారికి కేటాయించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడి అల్తాఫ్, కలెక్టరేట్ పరిపాలన విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల

సహకార సమాఖ్య ఛైర్మన్‌గా జయంత్‌బాబు

ప్రజాశక్తి-మద్దిపాడు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య (శరభయ్య సొసైటీ) ఛైర్మన్‌గా మండవ జయంత్‌బాబు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. టిడిపి మద్దిపాడు మండలం అధ్యక్షులుగా జయంత్‌బాబు పదేళ్లకు పైగా పనిచేశారు. ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్ గెలుపులో మండలంలో టిడిపికి మెజార్టీ రావడంలో కూడా కీలక పాత్ర పోషించారు. ఈ పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్‌ను కలిసి జయంత్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. రైతులకు మెరుగైన సేవలను అందించేందుకు కృషి చేస్తానన్నారు. డైరెక్టర్లుగా కోమటినేని వీరభద్రరావు, మాచవరపుజాన్ నియమితులయ్యారు.

ఎమ్మెల్యే బిఎన్‌ను సత్కరిస్తున్న జయంత్‌బాబు

జోరు వాన

(మొదటిపేజీ తరువాయి)

సిఎస్‌పురంలో 95.3, వెలిగండ్ల 92, పామూరు 86.4 మి.మీ.లు, రాచర్ల 69.1, పొన్నలూరు 68.1, తర్లుపాడు 67.6, పొదిలి 63.5, నాగులుప్పలపాడులో 58.2 మి.మీ.లుగా నమోదైంది. దాదాపుగా అన్ని మండలాల్లో ఒక మోస్తరు నుంచీ భారీ వర్షం కురిసింది. ప్రస్తుతం పంటలకు ఎటువంటి నష్టం లేదని వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాసరావు తెలిపారు. వర్షాలు ఇంకా పెరిగితే పంటలకు నష్టం తప్పదని భావిస్తున్నారు. ఈ వర్షాలు రబీకి సానుకూలంగా ఉన్నాయి. వర్షాలు తగ్గాక సాగు మొదలుకానుంది. పొగాకు, శనగ వంటి వాణిజ్య పంటల సాగు మొదలు కానుంది. బంగాళాఖాతంలో అల్పపీడనంతో అధికారులూ రెండ్రోజులుగా అప్రమత్తంగా ఉన్నారు. సముద్రంలో మత్స్యకారుల వేటను నిలిపేశారు. తీరప్రాంతాల్లో అలర్ట్ ప్రకటించారు. పాఠశాలలకు బుధవారం మధ్యాహ్నం నుంచి సెలవు ఇచ్చారు. ఒంగోలు పట్టణంలో లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరింది. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అధికారులను అప్రమత్తం చేశారు. పట్టణంలో సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ వర్షాలపై సమీక్ష చేశారు. విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. పోలీసుశాఖ కూడా అప్రమత్తమైంది. అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు పోలీసుశాఖ స్పందించడానికి సిద్ధంగా ఉందని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు వెల్లడించారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామన్నారు. పోలీసు కంట్రోలు రూము కూడా ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. వాగులు, వంకలు, చెరువుల వద్ద గస్తీ ఏర్పాటు చేయాలని పోలీసులను ఎస్పీ ఆదేశించారు. కలెక్టర్ రాజాబాబు బుధవారం ఉదయం శింగరాయకొండ మండలంలో పర్యటించారు. మత్స్యకారులతో మాట్లాడారు. సముద్రంలోకి వేటకు వెళ్లొద్దని సూచించారు.

లోతట్టు ప్రాంతాల్లో పంటలు మునక

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో బాపట్ల జిల్లా అంతటా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రేపల్లె, బాపట్ల వ్యవసాయ డివిజన్లలో సాగు చేసి ఉన్న లోతట్టు ప్రాంతాల్లోని వరి పంట కొంతమేర నేలవాలింది. ఖరీఫ్‌లో కొమ్మమూరు కాలువ, బోర్ల కింద ముందుగా సాగు చేసిన వరి పంట ప్రస్తుతం పొట్ట దశలో కొంత కంకి దశలో కొంత ఉంది. గాలితో కూడిన వానలు కురిస్తే వరి పైరు నేలకు వాలే పరిస్థితి ఉంది. ప్రస్తుతానికి అయితే వరి పంటకు ఇబ్బంది లేదు గానీ ఇలానే వరుసగా వర్షాలు పడితే పంటకు నష్టం వాటిల్లే పరిస్థితి ఉంది. చీరాల, పర్చూరు వ్యవసాయ డివిజన్లలో వేరుశనగ, శనగ సాగులో ఉంది. లోతట్టులో ఉన్న మెట్ట పొలాలు నీట మునిగాయి. ఎక్కువ రోజులు ఇదే పరిస్థితి ఉంటే శనగ పంటకు నష్టం జరుగుతుంది.

భారీ వర్షాలు ఉన్నాయని విశాఖపట్నం వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో జిల్లా అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు.ప్రధానంగా సముద్రతీర ప్రాంతాల మండలాల్లో అధికారులు తగిన చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలపాటు కంట్రోల్ రూమ్ నెంబర్ 08643220226 ప్రజలకు అందుబాటులో ఉంచారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, శిథిలావస్థకు చేరిన గహాలలో నివసించేవారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సూచించారు

తాగునీటి సమస్యపై సమీక్ష

ప్రజాశక్తి - గిద్దలూరు రూరల్

పట్టణ, గ్రామాల్లో తాగు నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజినీర్లను ఆదేశించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆర్ డబ్ల్యుఎస్ ఇంజినీర్లతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో తాగునీటి సరఫరా, వాటర్ ట్యాంకుల పురోగతిపై సమీక్షించారు. గతంలో జల జీవన్ మిషన్ ద్వారా మంజూరై పనులు జరుగకుండా రద్దు చేయబడిన ప్రాజెక్టులు తిరిగి మంజూరు అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని ఇంజినీర్లను ఆదేశించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్న గ్రామాలను గుర్తించి, సమస్యను శాశ్వతంగా పరిష్కరించే విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. గురుకుల పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం చ పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అధికారులు తరచూ గ్రామాల్లో పర్యటించి తాగునీరు సరఫరా పై ఆరా తీయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ డిప్యూటీ ఇంజినీర్ నవకిశోర్, అసిస్టెంట్ ఇంజినీర్లు అనూష , నాయక్, శ్రీనివాసులు, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

శ్రీయుత ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No : 43/2025
OS No : 67/2019

శ్రీ వల్లూరమ్మ స్వామి టెంపుల్ వల్లూరు గ్రామం .....DHR/వాది

వర్సెస్

సన్నెబోయిన నాగరాజు .....JDR/ప్రతివాది

To

సన్నెబోయిన నాగరాజు
S/o వెంకటేశ్వర్లు R/o వల్లూరు గ్రామం,
టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా

పైతెలిపిన Execution petitionలో నీవు JDRవి అయిఉన్నావు నీపై వాది బాకీరాబట్టు కొనుటకు EP దాఖలు చేశారు. పైనెంబర్ కేసులో కోర్టు వారు నీకు అనేక పర్యాయములు నోటీసులు పంపించినను కాలయాపన చేయుచున్నందున శ్రీయుత కోర్టు వారు నీ యొక్క హాజరు నిమిత్తం తేది 27-10-2025కి వాయిదా వేసి ఉన్నారు కావున ఆ రోజున ఉదయం గం 10.30 నిమిషాలకు పై తెలిపిన కోర్టు లో మీరు స్వయంగా గాని లేదా మీ తరపున వకీలు ద్వారా గాని పై కోర్టు లో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెయను లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

ఇట్లు
చింతం వెంకటరామిరెడ్డి
టి.శ్రీలక్ష్మి
అడ్వకేట్స్, ఒంగోలు

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 443/2022

గుత్తా వాసుబాబు .... వాది

మరియు

మొరివినేని వేణుగోపాలరావు .... ప్రతివాది

To

మొరవినేని వేణుగోపాలరావు
S/o నారాయణ, R/o 3వ లైన్,
బృందావన్ నగర్, ఒంగోలు

పై నెంబరు లోని వాది మీపై షెడ్యూలు ఆస్తికి ఎలాంటి అడ్డు ఆటంకములు కలగ చేయకుండా పర్మినెంట్ ఇంజక్షన్ ఉత్తర్వుల దావా వేయగా మీ నోటీస్ నిమిత్తం తేదీ:30-10-2025 వాయిదా వేసియున్నారు కనుక వాయిదా రోజున ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని యెడల మీపరోక్షమునందు తీర్మానించబడునని తెలియ జేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

ఇట్లు
M.అజయ్ బాబు
G.రామమూర్తి
Y.మౌనిక
వాది తరపు న్యాయవాదులు, ఒంగోలు

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No.342/2025
O.S.No.55/2018

కోట రామమోహనరెడ్డి
Rep. by his GPA Holder
కోట నాగేశ్వరరెడ్డి ... పిటీషనర్

Vs

ఆవుల రామమోహనరెడ్డి వగైరా ... రెస్పాండెంట్స్

To

R3 లక్కం పిచ్చమ్మ, W/o. రోశిరెడ్డి,
R4 మారం వెంకట సుబ్బమ్మ,
W/o. వెంకట రెడ్డి, లింగారెడ్డి కాలని, గవర్నమెంటు పాలడైరీ దగ్గర, కర్నూల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటీషనరు మీపై **U/o. 9 Rule 9 CPC** పరిహారం కోరి పిటీషన్ దాఖలు చేసి ఉన్నాడు. కావున మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేది: 04-11-2025 న ఉదయం గం॥10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేని యడల మీపై పరోక్షంగా తీర్మానం చేయబడును.

వాయిదా తేది: 04-11-2025

ఇట్లు:**వడ్డమాని శ్రీనివాస శాస్త్రి**
దరిశి అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.
తేది : 22-10-2025 సెల్ :9440109385

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No : 554/2021

షేక్ ఖాసీంపీరా ..వాది

వర్సస్

షేక్ ఖాజా మహమ్మద్ షరీఫ్ వగైరాలు..ప్రతివాదులు

To

3వ ప్రతివాది :
షేక్ ముంతాజ్ బేగం అలియాస్ ఖాజాబి
భర్త షేక్ మునీర్ మౌలాలి,
60 సం.లు, ముస్లిం, గృహిణి,
డో.నెం. 87-8-861, లక్ష్మీనగర్,
25వ వార్డు, గుంటూరు.

4వ ప్రతివాది:
షేక్ షహీదా బేగం అలియాస్ బేగం
భర్త షేక్ మహబూబ్ షరీఫ్,
58 సం.లు, ముస్లిం, గృహిణి,
డో.నెం. 8-1-557/1, సిద్దవటం రోడ్,
సిండికేట్ బ్యాంక్‌లైన్, సుమిత్రనగర్,
బద్వేలు టౌన్ మరియు మండలం,
వైయస్‌ఆర్ కడప జిల్లా.

పై నెంబరు దావాలోని వాదులు దావా షెడ్యూలు ఆస్థిని అనుభవించుకొనుటలో మీ వగైరాలు ఆటంక ఆక్షేపణలు చేయకుండ పర్మినెంట్ ఇంజక్షన్ పరిహారము పొందు నిమిత్తము మీ వగైరాల పైన దావాను దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో మీకేమైన ఆక్షేపణలు వున్న యెడల మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది :14-11-2025న ఉదయం గం. 10:30 ని.లకు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని హాజరై, మీ ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం : గిద్దలూరు
తేదీ : 22-10-2025 ఇట్లు
శ్రీ యు.మల్లిఖార్జునరావు,
శ్రీమతి బి.సంధ్యారాణి,
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 595/2023

బసిరెడ్డి బ్రహ్మానందరెడ్డి ..వాది

వర్సస్

ఈదుల రామమోహన్ రెడ్డి ..ప్రతివాది

To

ప్రతివాది:
ఈదుల రామమోహన్ రెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డి,
42 సం.లు, హిందు, వ్యాపారం,
యన్. బయనపల్లె గ్రామము,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా,
ప్రస్తుతం ప్లాట్ నెం. 101, ఫస్ట్ ఫ్లోర్,
యల్‌బి టవర్స్, గంగామార్ట్ ప్రక్కన,
శ్రీనగర్ కాలనీ, హైదరాబాదు.

పై నెంబరు దావాలోని వాది నీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ మొత్తము వగైరాలు రాగోరి దావాను దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీకేమైన ఆక్షేపణలు వున్న యెడల నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది 30-10-2025న ఉదయం గం. 10:30 ని.లకు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై, నీఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో నీపరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం : గిద్దలూరు
తేదీ : 22-10-2025 ఇట్లు
శ్రీ యస్.వి.నాగేంద్రబాబు,
వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL CUM V ADDITIONAL DISTRICT JUDGE AT: VIJAYAWADA

M.V.O.P.No. 32 of 2024

Between:
Varipalli Siva Sankar ...Petitioner

And

1.Baligarla Venkateswarlu 2.Bandaru Abhishek, 3.Kurava Maddanna 4. The APSRTC, Rep. by its Vice Chairman & MD, Vijayawada ....Respondents.

To,
Respondent No: 1
Baligarla Venkateswarlu, s/o.Kotaiah, Hindu, aged about 22 years, Driver of crime vehicle Auto bearing No.AP 16 39TA 3942, resident of D.No.13, Vage Madugu Village, Konaka Metla Mandal, Prakasam District.

Respondent No: 2
Bandaru Abhishek, s/o.Srinivas, Hindu, aged about 40 years, owner of crime vehicle Auto bearing No.AP 16 39TA 3942, resident of D.No.21 -10/3-108, Srinagar Colony, 3 rd Line, Madhura Nagar, Vijayawada, NTR District.

Please take notice that the above Petition had filed by petitioner to get compensation amount from the above Respondents. Respondents No. 1 and 2 avoid the notice not attend before this Hon'ble court. Hence this Hon'ble court ordered notice to you and posted the above matter to 07-11-2025 for your appearance. So you are hereby requested to appear before the above Hon'ble court on **07-11-2025** at **10.30** A.M., in person or through your advocate , failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble Court)

PULI SRINIVASA RAO,
PULI SOBHA RANI,
Advocates for Petitioner,
Vijayawada.
Cell: 95535 27999

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

నా క్లయింట్ ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్ విరాట్ నగర్ లాస్ట్ లైన్ కాపురస్తులు కందుకూరి నరసింహం గారి కుమారుడు వెంకటస్వామి నాకు ఇచ్చిన సంజాయిషి మేరకు ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లయింట్ వెంకటస్వామి తన ఆస్తి వివరములు గురించి డాక్యుమెంట్ రైటర్ దగ్గరకు సంప్రదించుటకు తేది 18/10/2025 న ఆటోలో వెళు తుండగా నాక్లయింట్ తాలూకు డాక్యుమెంట్స్ పోవుట జరిగినది అందులో డాక్యుమెంట్ నెంబర్ 830/1981 తేదీ :16-06-1981న నాక్లయింట్ తండ్రి పేరరిజిస్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు అయిఉన్నది. చుట్టుపక్కల వెతికి వెతికించినను దొరకివుండలేదు. సదరు దస్తావేజు కందుకూరి నరసింహం, యార్లగడ్డ కోటయ్య అతని కుమారులు వద్ద నుంచి GPA పొందిన ఏజెంట్ గడ్డం శంకరయ్య, తండ్రి లింగయ్య వ్రాయించి ఇచ్చిన దస్తావేజు అయిఉన్నది.

షెడ్యూలు:

ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట గ్రామ సర్వేనెంబర్ 115/1Aలోని Ac.3-92 సెంట్లులో ప్రత్యేకమైన హద్దులతో Ac:0-08 1/3 సెంట్లు ఇంటి స్థలము. కావున పై దస్తావేజు ఎవరికైన ను దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ కు తెలియపరచ వలసినదిగా కోరడమైనది.

ఇట్లు
పి.ఎస్.వి సత్యనారాయణ రెడ్డి,
అడ్వకేట్, ఎస్.వి.ఎస్ కళ్యాణ మండపం ప్రక్కన,
కోర్టు సెంటర్, ఒంగోలు,
సెల్ నెంబర్ 9390411081.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No : 885/2021
in
O.S. No : 554/2021

షేక్ ఖాసీంపీరా ..పిటిషనర్/వాది

వర్సస్

షేక్ ఖాజా మహమ్మద్ షరీఫ్ వగైరాలు ..రెస్పాండెంట్లు/ప్రతివాదులు

To

3వ రెస్పాండెంటు / 3వ ప్రతివాది:
షేక్ ముంతాజ్ బేగం అలియాస్ ఖాజాబి
భర్త షేక్ మునీర్ మౌలాలి,
60 సం.లు, ముస్లిం, గృహిణి,
డో.నెం. 87-8-861, లక్ష్మీనగర్,
25వ వార్డు, గుంటూరు.

4వ రెస్పాండెంటు / 4వ ప్రతివాది:
షేక్ షహీదా బేగం అలియాస్ బేగం
భర్త షేక్ మహబూబ్ షరీఫ్,
58 సం.లు, ముస్లిం, గృహిణి,
డో.నెం. 8-1-557/1, సిద్దవటం రోడ్,
సిండికేట్ బ్యాంక్‌లైన్, సుమిత్రనగర్,
బద్వేలు టౌన్ మరియు మండలం,
వైయస్‌ఆర్ కడప జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లోని పిటిషనర్/వాది పిటిషన్ షెడ్యూల్ ఆస్థిని అనుభవించుకొనుటలో మీ వగైరాలు ఆటంక ఆక్షేపణలు చేయకుండ ఇంటరిమ్ ఇంజక్షన్ పరిహారము పొందు నిమిత్తము మీ వగైరాల పైన పిటిషన్ ను దాఖలు చేసియున్నాడు. సదరు పిటిషన్ లో మీకేమైన ఆక్షేపణలు వున్న యెడల మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది :14-11-2025 న ఉదయం గం. 10:30 ని.లకు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని హాజరై, మీఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో మీపరోక్షమందు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం : గిద్దలూరు
తేదీ : 22-10-2025 ఇట్లు
శ్రీ యు.మల్లిఖార్జునరావు,
శ్రీమతి బి.సంధ్యారాణి,
అడ్వకేట్స్, గిద్దలూరు.

Ph: 08592-233005

ది గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల మరియు క్యూరర్ల సహకార మార్కెటింగ్ సంఘము లిమిటెడ్, భాగ్యనగర్ 1వ లైను- ఒంగోలు.

మహాజన సభ సమావేశము

ది గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల మరియు క్యూరర్ల సహకార మార్కెటింగ్ సంఘము లిమిటెడ్, ఒంగోలు యొక్క మహాజన సభ తేది : 10-11-2025 సోమవారం ఉదయం 11-00 గం.లకు సంఘ ప్రధాన కార్యాలయము, ఒంగోలు నందు సంఘ అధ్యక్షురాలు శ్రీమతి తాటిపర్తి ఉదయలక్ష్మీ గారి అధ్యక్షతన జరుగును. కావున మహాజన సభ సభ్యులు అందరూ హాజరు కావలసినదిగా కోరడమైనది

పొంగిపొర్లిన వాగులు

సముద్రం వద్దున ఉన్న బోట్లు, వలలు

పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు

సముద్రం తీరంలో ఎగిసిపడుతున్న అలలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావంతో బుధవారం నాడు సముద్ర తీరంలో అలలు భారీగా నుర గలతో ఎగిసిపడుతున్నాయి. తుఫాను ప్రభావం కారణంగా శింగరాయకొండ మండలంలో భారీ వర్షం నమోదయింది. బుధవారం ఉదయం నుంచి వర్షం కురుస్తూనే ఉన్నప్పటికీ మత్స్యకారులు సముద్రం ఒడ్డున ఉన్న బోట్లు వలలను సురక్షిత ప్రాంతాలకు తరలించే పనిలో ఉన్నారు. పాకల, ఊళ్లపాలెం సముద్ర తీర ప్రాంతంలో అలలు ఉధృతి బుధవారం సాయంత్రానికి తీవ్రంగా ఉంది.

సంతనూతలపాడు: భారీ వర్షాల వల్ల కారణంగా మండలంలోని మంగమూరు- ఒంగోలు మధ్యనున్న నల్ల వాగు పొంగి పొర్లుతుంది. దీంతో జిల్లా కేంద్రమైన ఒంగోలు వెళ్లేందుకు వీలు లేక అంతరాయం ఏర్పడింది. ఈవాగుపై లోలెవెల్ సప్టా మాత్రమే ఉంది. ముఖ్యంగా భారీ వర్షాల వల్ల వాగు లోనికి భారీగా వర్షపు నీరు చేరి పొంగి సప్టాపై నీరు ప్రవహిస్తున్నది. దీంతో వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముమ్మర బందోబస్తును ఏర్పాటు చేసారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న నల్లవాగు

నాగులుప్పలపాడు: అల్పపీడన ప్రభావంతో మండలంలో ఎడతెరిపి లేని వర్షాలతో వాగులు వంకలు పొంగి ప్రవహించగా ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలు నీటమునిగాయి.

పామూరులో రోడ్డుపై పారుతున్న నీరు

మండలంలోని మట్టిగుంటవాగు, ఉప్పుగుండూరు నాగన్న వాగు, మాచవరం ఉప్పుగుండూరు మధ్య ఉన్న వాగులు పొంగి ప్రవహించాయి. నాగులుప్పలపాడు, గ్రోత్ సెంటరు మధ్య ఉన్న కొత్తకోట, హనుమాపుపరం వాగులు పొంగి ప్రవహించడంతో రాకపోకలు నిలిచి పోయాయి. ఆ ప్రాంతంలో ఎప్పటి నుండో హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నప్పటికి ప్రభుత్వాలు మారిన ప్రతిపాదనలతోనే సరిపెడితున్నారే తప్పా ఆచరణకు నోచుకోవడంలేదు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వంలోనైన హైలెవల్ బ్రిడ్జినిర్మించాలని ఆప్రాంత ప్రజలు కోరుతున్నారు.

నీట మునిగిన పంటలు

కొండపిలో రోడ్డుపై నీటితో వాహనదారుల అవస్థలు

మండలంలో ఖరీఫ్‌లో మొక్కజొన్న 200 ఎకరాలు, మిర్చి 500 ఎకరాలు, మినుము 150 ఎకరాలు, పత్తి 50 ఎకరాల్లో సాగు చేసారు. మొక్కజొన్న కండెల్లో నీరు పోసుకొని దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మిగిలిన పంటలు ప్రస్తుతానికి ఈ వర్షంకు అనుకూలంగా ఉన్నప్పటికీ వర్షం ఆగకపోతే పంటలన్ని ఉరకెత్తే ప్రమాదం ఉందని రైతాంగం ఆందోళన చెందుతున్నారు.

మిర్చి పంట పరిశీలన

మండలంలోని కండ్లగుంట గ్రామంలో మిర్చి పంటను ఉద్యానవన శాఖాధికారి సంధ్య బుధవారం పరిశీలించారు మిర్చిలో నీరునిలబడి దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు అదికతేమ వలన తెగుళ్ళు ఆశించే ప్రమాదం ఉందని నిటిని భయటకు పంపించే ఎర్పాటు చేసుకోవాలని సూచించారు,

పామూరు: గత రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని వాగులు వంకలు ప్రవహిస్తున్నాయి. పామూరు మండలంలోని మోపాడు రిజర్వాయర్ మరియు పలు ప్రాంతాలలోను తహశీల్దార్ వాసుదేవరావు, ఎస్సై కిషోర్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇబ్బందిగా ఉన్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తమై సమాచారం ఇవ్వాలని సూచించారు. బోడవాడ వాగు ప్రవహించడంతో ప్రజల రాకపోకలు నిలిచిపోయింది. చెరువులు వాగులు నదులు వాటి ప్రవాహం దాటుటకు ఈదుటకు ప్రయత్నించవద్దని ప్రజలందరూ రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు .మోపాడు ఆయు కట్ట చైర్మన్ చుంచు కొండయ్య, వైస్ చైర్మన్ ఎం నరసింహారావు, వీఆర్వో రామాంజనేయులు పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో పాల్గొన్నారు.

సిఎస్‌పురం: మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటం వల్ల బోర్లలో నీటి శాతం పెరిగి పంటలు పండేందుకు అనుకూలంగా మారింది. ఈ వర్షాల వల్ల పైర్లకు జీవం పోసినట్లయింది. ముఖ్యంగా రహదారులన్నీ చిద్రమైపోయాయి ఎక్కడ చూసినా కూడా బురదమయంతో కూడిన రహదారులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా సిఎస్.పురం పట్టణంలో డీజీపేట వెళ్లే రోడ్డు అత్యంత బురదమయంగా మారింది.

కొండపి: వాయుగుండం ప్రభావంతో మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం మోస్తారు వర్షం కురిసింది. కొండపిలోని ప్రధాన రహదారులలో రోడ్డుపై వర్షపు నీరు నిలబడి వాహనదారులు పాదాచారులు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొన్నారు. సాయిబాబా గుడి సమీపంలో గిలకలోతుపైనే నీళ్ల నిలబడ్డాయి. ప్రభుత్వ కార్యాలయ భవన సముదాయంలో తహసిల్దార్ కార్యాలయం నుంచి ఇతర కార్యాలయాలకు వెళ్లే మార్గంలో సిమెంటు రోడ్డుపై వర్షపు నీరు నిలిచి అర్జీదారులు, అధికారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అనకర్లపూడి రోడ్డులో అట్లేరు చప్టాపై రక్షణ గోడలు లేకపోవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని వాహనదారులు చర్చించుకుంటున్నారు.

అనుమానాస్పద స్థితిలో తండ్రీకొడుకులు మృతి

ప్రజాశక్తి-పొదిలి

అనుమానాస్పద స్థితిలో తండ్రీకొడుకులు మృతి చెందిన సంఘటన మండలంలోని సలకనూతల గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మాదాల కోటయ్య (59), ఆయన కుమారుడు మాదాల వెంకటేశ్వర్లు(25) మంగళవారం సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో ఊరి బయట పొగాకు బ్యారన్ వద్ద అనుమానాస్పద స్థితిలో మృతి చెందిపడి ఉండడాన్ని గ్రామస్థులు గుర్తించారు. వెంటనే వారిని పొదిలిలోని ఓ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందారు.

మృతి చెందిన కోటయ్య, వెంకటేశ్వర్లు

విద్యుత్ షాక్‌తో చనిపోయి ఉండొచ్చని గ్రామస్తులు అనుమానిస్తుండగా వారి ఒంటిపై స్వల్ప గాయాలు కూడా ఉన్నాయి. కోటయ్య భార్య గతంలోనే మృతి చెందారు. సంఘటన జరిగిన సమయంలో కుటుంబ సభ్యులు అందుబాటులో లేకపోవడం ప్రమాదానికి స్పష్టమైన కారణాలు తెలియడం లేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పొదిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విద్యుత్ షాక్‌గా అనుమానిస్తున్నప్పటికీ అటువంటి పరిస్థితి ఏమీ లేదని ఆ శాఖ అధికారులు చెప్తున్నారు. పోస్టుమార్టం రిపోర్టు వస్తే అసలు విషయం తెలిసే అవకాశం ఉంది.

వాలీబాల్ పోటీలలో విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-టంగుటూరు

విజేతలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

స్కూల్ గేమ్స్ అండర్ 14, 17 డివిజినల్ వాలీబాల్ పోటీలు ఒంగోలు డి. ఆర్ .ఆర్. ఎం.మున్సిపల్ హై స్కూల్‌లో మంగళవారం జరిగాయి. ఈ వాలీబాల్ పోటీలలో టంగుటూరు మండలం ఆలకూరపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి 11 మంది ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు వాకా వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ పోటీలలో అండర్-17 విభాగంలో బాలురు ఆర్.కార్తికేయ, ఎన్.సాయి వినేష్, బాలికల విభాగంలో పి.సుచరిత, పి.జాస్మిన్, యు.దేదీప్య విజియం సాధించారు. అండర్ 14 విభాగంలో బాలురు జి.సాత్విక్, వై.సాత్విక్, బాలికల విభాగంలో ఎస్.కుందన, వి.వందన, కె.జెస్సిక, ఎల్.ప్రవస్థిలు ఎంపికయ్యారు. ఈతముక్కల హైస్కూల్‌లో గురువారం జరిగే జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీలలో పాల్గొంటారని పాఠశాల పిడి పి.వెంకట్రావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు టి.అన్నపూర్ణ, పి.రాజసులోచన, ఎన్.నిర్మల, ఎం.చెన్నయ్య, ఎ.విజయలక్ష్మి, బి.అరుణ కుమారి, పి.సుబ్బారావు, డిబి.భూషణ్ రెడ్డి మరియు ఎస్.ఎం.సి చైర్మన్ సి.హెచ్ పున్నయ్య చౌదరి అభినందించారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-దర్శి

దొనకొండ మండలం ఆరవెల్లిపాడులో పాపయ్య అనే వ్యక్తి వద్ద అక్రమంగా ఉన్న 15 మద్యం బాటిళ్లను, తెల్లపాడులో సుబ్బరాయుడు వద్ద 13 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసులను నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ కె.శ్రీనివాసరావు తెలిపారు. అక్రమ మద్యం బాటిళ్లు కలిగి ఉంటే కేసులు నమోదు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ యాసిఫ్ షరీఫ్, కానిస్టేబుళ్ళు శ్రీనివాసరావు, నాగరాజు పాల్గొన్నారు.

గడ్డిమందు తాగిన మహిళ మృతి

ప్రజాశక్తి-దర్శి

గత నెల 29న గడ్డిమందు తాగి ఆత్మహత్య యత్నం చేసిన మహిళ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. స్థానిక ఏడీఏ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న తిల్లిక రవణ (47) కార్యాలయంలో ఉద్యోగి వేధింపులతో గత నెల 29న పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఒంగోలులో కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందగా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మైన్స్ డిఎంజి చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు

గనుల శాఖ డిఎంజిని కలిసిన గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు

సమస్యలపై వినతిపత్రం అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని చీమకుర్తి, మార్టూరు ప్రాంతాల్లోని గ్రానైట్ పాలిషింగ్ ఫ్యాక్టరీ యజమానుల సంఘాల నాయకులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర భూగర్భ గనుల శాఖ డిఎంజి (డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ) డబ్ల్యూ బి.చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. బుధవారం నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయనను విజయవాడలోని భూగర్భ గనుల శాఖ కార్యాలయంలో కలిసి ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యజమానులు డీఎంజీ చంద్రశేఖర్ దృష్టికి పలు సమస్యలను తీసుకొచ్చారు. సీనరేజీను రాష్ట్ర ప్రభుత్వ నియమించిన ప్రైవేట్ సంస్థకు చెల్లించి రాయిని ప్రాసెసింగ్ చేసి గ్రానైట్ పలకలను విక్రయించి రవాణా చేసే సమయంలో ప్రైవేటు సంస్థ అజమాయిషి లేకుండా ట్రాన్సిస్ట్ ఫారం వ్యవస్థను రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వం గతంలో స్లాబ్ సిస్టంలో నిర్ణయించిన ప్రకారం ఒక్కో బ్లేడుకు నిర్ణయించిన సీనరేజీ రేటును పాత రేటు ప్రకారమే వసూలు చేయాలని కోరారు. పరిశ్రమ సంక్షోభంలో ఉన్నందున ఆదుకోవటానికి తమ వంతు సహకరించాలని కోరారు. ఫ్యాక్టరీ యజమానుల సమస్యలను పరిశీలించి పరిష్కారాన్ని కృషి చేస్తానని డిఎంజి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి ప్రాంత ఫ్యాక్టరీ యజమానుల సంఘాల నాయకులు మార్వెల్ బుజ్జి, కాట్రగడ్డ రమణయ్య, లగడపాటి శ్రీను, మలినేని వెంకటేశ్వర్లు, సురేషు, మార్టూరు ప్రాంత గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానుల సంఘాల నాయకులు సురేషు, మస్తానయ్య, కృష్ణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

పాలకవర్గంతో ప్రమాణం చేయిస్తున్న నరేంద్రవర్మ

పిఎసిఎస్ చైర్మన్‌గా శివపార్వతి

ప్రజాశక్తి - బాపట్ల

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రైతులకు అవసరమైన రుణాలు అందించి అన్నదాతల అభివృద్ధితో పాటు వ్యవసాయ రంగంలో అధిక ఆహార ఉత్పత్తుల సాధనకు కృషి చేయాలని శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పిట్టలవానిపాలెం మండలం ఖాజీ పాలెం వ్యవసాయ ప్రాథమిక సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) నూతన చైర్మన్‌గా ఎన్నికైన మెండు శివపార్వతి కిషోర్, సభ్యులుగా యెనుముల శ్రీనివాసరావు, మర్రిపూడి సామ్యూల్‌తో కూడిన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి నామన వెంకట శివ నారాయణ, అఫ్జల్, షేక్ దాదా, సాయిబాబు, పృథ్వీరాజ్, కనుమూరి సాంబ మూర్తిరాజు, కార్యదర్శి లక్కంరాజు వెంకటపతి రాజు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న నరేంద్రవర్మ

డ్రైనేజీ నిర్మాణానికి ప్రత్యేక ప్రణాళిక

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలో మురుగు నీటి పారుదలకు అవసరమైన డ్రైనేజీ నిర్మాణానికి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పట్టణంలోని 34వ వార్డు దర్గి పెద్ద మస్తాన్ నగర్‌లో శ్రీ కృష్ణ దేవాలయం వద్ద నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పట్టణంలోని 14వ వార్డు కారుమూరి హనుమంతురావు కాలనీలో లో ఓల్టేజ్ సమస్య పరిష్కరించేందుకు అమర్చిన నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభించారు. కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తోట నారాయణ, టిడిపి అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న మానసిక వికాస కౌన్సిలర్

విద్యార్థులు ఒత్తిడిని ఎదుర్కోవాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు

పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా ఉండాలని ప్యారిజాన్ అన్నారు. మండలంలోని గంగవరం వల్లేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. హై స్కూలులో విద్యార్థుల మానసిక ఆరోగ్య అవగాహన కల్పించారు. విద్యార్థులకు మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యత, మానసిక స్థిరత్వం, ఆత్మవిశ్వాసం పెంపుదల, తమ భావాలను సానుకూలంగా వ్యక్తపర్చు కోవడం, పాఠశాల జీవితంలో ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. మనసు ప్రశాంతంగా ఉంటేనే చదువులో, జీవితంలో విజయం సాధించగలమని తెలిపారు. హెచ్‌ఎం ఎన్ సమత పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి - బాపట్ల

అయ్యప్ప మాల ధరించిన భక్తులకు శాసన మండలి మాజీ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ బుధవారం అన్నదానం ప్రారంభించారు. పట్టణంలోని శివాలయంలో జరిగే అన్నదానం 41 రోజులు పాటు నిరాటంకంగా నిర్వహించను న్నట్లు తెలిపారు. గత 21ఏళ్లుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ బుర్లె రామ సుబ్బారావు, గురు స్వామి సుబ్బారావు, లక్ష్మీనారాయణ, బూర్లె అనిల్ కుమార్ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ కుట్రను తిప్పికొట్టాలి

ప్రజాశక్తి - రేపల్లె

వైద్య కాలేజీల ప్రైవేటుపరం చేసి పేద విద్యార్థులకు నష్టం చేసే కూటమి ప్రభుత్వం కుట్రను తిప్పి కొట్టాలని సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ కోరారు. స్థానిక సిఐటియు కార్యాలయంలోని కొరటాల మీటింగ్ హాల్లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జై భీమ్ పార్టీ ఇంచార్జ్ దోవా రమేష్ రాంజీ, కాంగ్రెస్ ఇంచార్జ్ కొప్పనాతి నాగబాబు, సిపిఐ నాయకులు కనిగంటి రమేష్, న్యాయవాది కాసిం మాట్లాడారు. వైద్య కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తే వైద్యం వ్యాపారంగా మారి పేదలకు వైద్యం అందక ప్రాణాలు కోల్పోవల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. పేదలకు ప్రభుత్వం రంగంలో వైద్యం అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం ప్రారంభించిన 17 వైద్య కళాశాలలను పిపిపి పద్ధతిలో ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే ఆశించిన ఫలితం రావని అన్నారు. కొత్తగా ఏర్పడిన జిల్లాకు వైద్య కళాశాల అవసరం ఎంతో ఉందని అన్నారు. రాష్ట్రంలో కార్పొరేట్ వ్యాపార వేత్తలకు రూ.లక్షల రాయితీలు ఇస్తున్నారని అన్నారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్‌కు రూ.1.22 లక్షలు వివిధ రూపాల్లో రాయితీలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. లక్ష్యాన్ని నీరుగార్చే విధంగా కూటమి ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అప్పగించే అంశాన్ని పునరాలోచన

మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి మణిలాల్

చేయాలని అన్నారు. వెనుకబడిన తరగతులు, నిమ్న జాతులు, ఈబీసీ ద్వారా చదువుకునే ప్రజలు వైద్య విద్యకు దూరం అవుతారని అన్నారు. పేద ప్రజలకు అందాల్సిన ఉచిత వైద్యం లక్ష్యం నెరవేరదని అన్నారు. సామాన్య విద్యార్థులకు వైద్య విద్య అవకాశాలు తగ్గిపోతాయని అన్నారు. ప్రభుత్వ నిధులు, ప్రజా ఆస్తిని వ్యక్తిగత స్వార్థం కోసం ఉపయోగించే ప్రమాదం బారిన పడే అవకాశాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజలు, ప్రజా సంఘాలు మూకుమ్మడిగా ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. సమావేశంలో విద్యార్థి, యువజన, కార్మిక, మహిళా సంఘాల నాయకులు సిహెచ్ ప్రకాష్, అగస్టీన్, జె ధర్మరాజు, కె యూన్నీ, కె శ్రీనివాసరావు, కె రమేష్, కె ప్రతాప్ పాల్గొన్నారు.

రేషన్ షాపులో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని తోటవారిపాలెం రేషన్ షాపును కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామ సచివాలయం, చౌక ధరల దుకాణం పరిశీలించారు. జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాల నేపథ్యంలో సముద్రతీర ప్రాంత గ్రామాల పరిస్థితి సమీక్షించారు. వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు ఏర్పడ కుండా తగు చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒకు సూచించారు. సహకార పరపతి సంఘం గోడౌన్‌లో నడుస్తున్న చౌక ధరల దుకాణాన్ని పరిశీలించారు. దుకాణ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని విఆర్‌ఓకు సూచించారు. గోడౌన్ పైకప్పు రంధ్రాలతో ఉండటం, బియ్యపు సంచులు తడిచే ప్రమాదం ఉండటం, నేలలో గుంతలు ఉండటం వంటి లోపాలు గుర్తించిన ఆయన

రేషన్ షాపు పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్

ఆ ప్రాంగణాన్ని ఖాళీ చేసి వేరే సురక్షిత ప్రదేశానికి షాపును వెంటనే తరలించి చాలని ఆదేశించారు. దుకాణ డీలర్‌కు తగిన నోటీసులు జారీ చేయాలని తహశీల్దారుకు సూచించారు. తనిఖీలో ఆర్‌డిఒ చంద్రశేఖర్, తహశీల్దారు గోపీకృష్ణ, ఈఓఆర్డి రామకృష్ణ పాల్గొన్నారు.

అధిక వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - రేపల్లె

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లోతట్టు తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు లోతట్టు ప్రాంతాలను పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాలు పరిశీలించాలని అన్నారు. జిల్లా కార్యాలయం నుండి అందుతున్న వర్ష సూచనలు వాట్సాప్ గ్రూపులు, దండోరా ద్వారా

తహశీల్దారు శ్రీనివాసరావు

ప్రజలకు చేరవేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు. రైతులు, వృద్ధులు, చిన్నపిల్లలు, పశువులు వర్ష ప్రభావానికి గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మట్టి మిద్దెల్లో నివసించే వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. తనకు 87126 55924, డయల్ 100కు ఫోన్ చేయాలని సూచించారు.

పోక్సో చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - చీరాల

మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం శక్తి యాప్ అందుబాటులోకి తెచ్చిందని సిఐ ఎస్ సుబ్బారావు అన్నారు. ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు డీఎస్పీ మొయిన్ సూచనలతో పట్టణంలోని ఎన్ఆర్‌పిఎం ఉన్నత పాఠశాలవిద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్ఐ ఎ హరిబాబు, కానిస్టేబుళ్లు కె సుబ్బారావు, సునీత, ధనలక్ష్మి, హెచ్‌ఎం సాల్మన్, పాల్గొన్నారు.

రేపల్లె : శక్తి యాప్, పోక్సో చట్టాలపై విద్యార్థినీ, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు పట్టణంలోని ఎన్ఎస్ఎస్ మున్సిపల్ హైస్కూలు విద్యార్థినీ, విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఆపదలో శక్తి యాప్ ఉపయోగించాలని అన్నారు. ప్రత్యర్థులను

అవగాహన కల్పిస్తున్న చీరాల టైన్ సిఐ సుబ్బారావు

ఆత్మధైర్యంతో ఎదుర్కొనే అంశంపై చైతన్య కలిగించారు. శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, వాటిని వినియోగించే విధానంపై అవగాహన కల్పించారు. పోక్సో చట్టం ప్రకారం బాలికలపై నేరాలు చేసే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సిఎండికి వివరిస్తున్న ఆమంచి కృష్ణమోహన్

బ్యాక్‌బిల్ రద్దుపై 'ఆమంచి' వినతి

ప్రజాశక్తి - వేటపాలెం

ఆక్వా రైతుల కష్టాలు తీరేలా చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ విద్యుత్ శాఖ సిఎండి పుల్లారెడ్డిని కలిసి బుధవారం విజ్ఞప్తి చేశారు. వేటపాలెం, చిన్నగంజాం పరిధిలో ఆక్వా రైతులు క్రమం తప్పకుండా విద్యుత్ బిల్లులు చెల్లిస్తూనే ఉన్నప్పటికీ తాజాగా బ్యాక్ బిల్ పేరుతో కొత్త బిల్లులు పంపించడం రైతుల్లో ఆందోళనకు దారితీసిందని వివరించారు. ఈ సమస్య పరిష్కరించాలని సిఎండీ పుల్లారెడ్డిని కలసి వినతి పత్రం అందజేశారు. రైతులు ఇప్పటికే విద్యుత్ ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న సమయంలో బ్యాక్‌బిల్ విధించడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతు పక్షపాతంగా వ్యవహరించాలని, క్రమం తప్పకుండా బిల్లులు చెల్లించిన వారికి మళ్లీ బాకీ భారం వేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వ స్థాయిలో పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సిఎండిని కలిసిన వారిలో తేళ్ల రామయ్య, కుంచాల గిరి, ముంగర వెంకటరామయ్య, పెరుగు భాస్కర్, జరుగుల రమేష్, ఆమంచి సుబ్బారావు, వడ్లమూడి సాంబ, లక్ష్మీనారాయణ, కీర్తి శ్రీను, నాయుడు హనుమంతరావు, సున్న రోశయ్య, కరణం మురళి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

టెక్స్‌టైల్ పరిశమ సందర్శిస్తున్న విద్యార్థులు

టెక్స్‌టైల్ పరిశ్రమ సందర్శన

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని తిమ్మాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా కుంకుపాడు పరిధిలోని కల్లం టెక్స్టైల్స్ లిమిటెడ్‌ను 10వ తరగతి విద్యార్థులను తీసుకెళ్లారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా అక్కడ జరుగుతున్న ఉత్పత్తులు, మ్యానుఫ్యాక్చరింగ్ విభాగం, ఫ్యాక్టరీకి అవసరమైన పవర్ సప్లయ్, సోలార్ ప్లాంట్ ద్వారా ఎలా ట్రాన్స్‌ఫర్ చేస్తారో అక్కడున్న సోలార్ సిస్టం చూసి అర్థం చేసుకున్నారు. ఫ్యాక్టరీ ఎండి శివారెడ్డి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. విద్యార్థులు నిజ జీవితంలో ఎలా ఉన్నత స్థాయికి చేరుకోవాలో చెప్పారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం పి గంగాధర్ మాట్లాడుతూ ఒకేషనల్ కోర్సులను ప్రవేశపెట్టి విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న సమగ్ర శిక్ష వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వోకేషనల్ టీచర్స్, పిడి యు మధుబాబు, రవి, సీఆర్ పి రమేష్ పాల్గొన్నారు.

సంతకాల సేకరణలో పాల్గొన్న వైసిపి నాయకులు

సూరేపల్లిలో వైసిపి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని సూరేపల్లిలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ సిఎం జగన్మోహనరెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ వైసిపి ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు ఆదేశానుసారం బుధవారం గ్రామ స్థల సంతకాలు సేకరించారు. వైసిపి గ్రామ పరిశీలకులు పసుపులేటి శివరామ ప్రసాద్, వైసిపి గ్రామ కమిటీ కార్యదర్శి యేమినేని హేమ బాబు, పేటేటి వెంకట దుర్గాకిరణ్ పాల్గొన్నారు. పెదపులివర్రులోని పెదపాలెంలో ఎంపిపి డివి లలిత కుమారి ఆధ్వర్యంలో సంతకాలు సేకరించారు. నాగమల్లేశ్వరరావు ఉన్నారు.

ప్రజాశక్తి 5
గురువారం 23 అక్టోబర్ 2025

హమాలీల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రకాశం జిల్లాలో సివిల్ సప్లై హమాలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు డిమాండ్ చేసింది. బుధవారం నాడు హమాలీల యూనియన్ నాయకులు జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జీ వరలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు, సివిల్ సప్లై హమాలీల యూనియన్ గౌరవ అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ జిల్లాలో నెలల తరబడి బిల్లులు, జీతాలు చెల్లింపులో ఆలస్యం జరగడం వల్ల పనులు చేయడం కష్టసాధ్యమైందని వివరించారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యాసంస్థలకు, అంగన్వాడీలకు సరుకులు సరఫరా చేయడం చాలా భారంగా మారిందని పేర్కొన్నారు. ఇలాగే కొనసాగితే పనులు ఆపక తప్పదు అని హెచ్చరించారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ప్రావిడెంట్ ఫండ్ సమస్యలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చాలామంది కార్మికులు ఉద్యోగంలో ఉన్నప్పుడే మరణించగా, వారి కుటుంబాలకు రావలసిన పీఎఫ్, పెన్షన్ మొత్తాలు ఏళ్ల తరబడి రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల సామాన్య కార్మికుల జీవనోపాధి ప్రమాదంలో పడిందని వ్యాఖ్యానించారు. స్కూళ్లలో సాయంత్రం 4 గంటల తర్వాత సిబ్బంది అందుబాటులో లేక, ఎక్కువ దూరం సరుకులు మోయాల్సి వస్తుందని తెలిపారు. పాత విధానం ప్రకారం సరుకులు సరఫరా చేయడానికి అధికారులు వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. మేనేజర్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, బకాయిలను వీలైనంత త్వరలో చెల్లించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి బత్తుల గోపాలరావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మేనేజర్ వరలక్ష్మితో మాట్లాడుతున్న కాలం సుబ్బారావు

లోతట్టు ప్రాంతాల్లో

మేయర్, కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరంలో భారీ వర్షం కారణంగా నీటి మునిగిన లోతట్టు ప్రాంతాలైన రిమ్స్ మెయిన్ రోడ్, మదర్ థెరిసా కాలనీ, నేతాజీ కాలనీల్లో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు పర్యటించారు. మోకాళ్ల లోతు నీళ్లలోనే కాలనీల్లో పర్యటించి.. వర్షం వల్ల స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు మదర్ థెరిసా కాలనీలో నీటిపారుదలకు ఆటంకంగా వున్న ఆక్రమణలను తొలగించారు. కార్యక్రమంలో ఒంగోలు తహశీల్దార్ పి.మధుసూదనరావు, శానిటరీ సూపర్వైజర్ పిచ్చయ్య, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తున్న కమిషర్, తహశీల్దార్, మేయర్

వైఎస్.జగన్‌ను కలిసిన రాజీవ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రఅధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాలడుగు రాజీవ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకలాపాలపై, ఒంగోలు, సంతనూతల పాడు నియోజకవర్గాలలో పార్టీ అభివృద్ధికి దోహదపడాలని జగన్‌తో చర్చించినట్లు సమాచారం.


జగన్‌తో రాజీవ్

24న ఎంపీ మాగుంట పర్యటన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈనెల 24న పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఉదయం 8 గంటలకు ఒంగోలు ఎంపి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10 గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమాలకు ఎంపి మాగుంట హాజరవుతారు. సాయంత్రం 3 గంటలకు తాళ్ళూరు మండలం, సోమవరప్పాడు గ్రామంలోని గుంటిగంగమ్మ దేవస్థానం వద్ద దేవస్థాన చైర్మన్ కొసనా గురుబ్రహ్మం ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన అన్నదాన సత్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.

కాపు సంఘాలకు అభినందనలు

దళిత నేత నీలం నాగేంద్రరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామానికి చెందిన బలిజ కులస్తుడు తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు హత్య కేసులో పరిహారం ఇప్పించటంలో ప్రభుత్వ మెడలు వంచిన కాపు సంఘాలకు దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అభినందనలు తెలిపారు. బుధవారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అన్ని కులాలు ఓట్లు వేశారని, ఇకపై రాష్ట్రంలో జరిగే అన్ని హత్య కేసుల్లోనూ కుల ప్రస్తావన లేకుండా ఇలాంటి నష్టపరిహారమే ఇవ్వాలని నాగేంద్ర డిమాండ్ చేశారు.

భారీ వర్షాల నేపథ్యంలో

అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి..

తీర ప్రాంతాల్లో పరిశీలించిన కలెక్టర్ రాజాబాబు

కొత్తపట్నంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-కొత్తపట్నం, శింగరాయకొండ, టంగుటూరు

భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండటంతో పాటు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ ప్రకాశం జిల్లాకు తుఫాన్ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ రాజాబాబు, జిల్లాలోని తీర ప్రాంత మండలాలైన సింగరాయకొండ, టంగుటూరు, కొత్తపట్నం మండలాల్లోని మత్స్యకార గ్రామాల్లో విస్తతంగా పర్యటించి, ప్రభుత్వం యంత్రాంగం చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లను పరిశీలించడంతో పాటు మత్స్యకారులను అప్రమత్తం చేశారు. తొలుత కలెక్టర్ శింగరాయకొండ తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భారీ వర్షాల నేపథ్యంలో చేపడుతున్న ముందస్తు జాగ్రత్తలు, చర్యలపై సమీక్షించి మండల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం శింగరాయకొండ మండలం, ఊళ్ళపాలెం పల్లెపాలెం గ్రామాన్ని తహశీల్దార్ రాజేష్, ఎండిఓ డి.జయమణితో కలిసి.. సందర్శించి మత్స్యకారులతో మాట్లాడారు. అనంతరం కలెక్టర్ టంగుటూరు మండలంలోని ఆలకూరపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తహశీల్దార్ ఆంజనేయులుతో కలిసి సందర్శించి భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అధికారులు చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ కొత్తపట్నం మండలంలోని ఈతముక్కల పల్లెపాలెం ను సందర్శించి మత్స్యకారులతో మాట్లాడారు. కొత్తపట్నం బీచ్‌ను కూడా సందర్శించి.. మత్స్యకారులు చేపలవేటకు వెళ్లరాదని కోరారు. కొత్తపట్నంలో కొన్ని ప్రాంతాలు వర్షపు నీటితో మునిగే అవకాశం ఉందని, వర్షం నీరు సముద్రంలోకి వెళ్ళేలా అవుట్ లెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా.. కలెక్టర్ స్పందిస్తూ, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్డీఓ కళావతి, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిఆర్డిఏ పిడి నారాయణ, డీపీఓ వెంకటేశ్వర రావు, మత్స్య శాఖ జేడి శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బాలశంకర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, సంబంధిత మండలాల తహసిల్దార్లు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

చెరువును తలపిస్తున్న ఒంగోలు, కర్నూల్‌రోడ్డు

వర్షపునీటితో కర్నూలు రోడ్డు మునక....

ఒంగోలు సిటీ: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఒంగోలు నగరం జలమయమైంది. నగరంలోని ప్రధాన రహదారులు చెరువుల్ని తలపిస్తున్నాయి. ప్రధానంగా కర్నూలు రోడ్డు వర్షపు నీటితో మునిగిపోయి రెండు వైపులా వర్షపు నీరు ఏరుల్లా ప్రవహిస్తోంది. సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేని కారణంగా కర్నూలు రోడ్, భాగ్యనగర్, మార్కెట్ సెంటర్, కొత్తపట్నం బస్టాండ్, బైపాస్ రోడ్‌తో పాటు అనేక ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. ఫలితంగా పాదచారులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగమూరు రోడ్డు, అంజయ్య రోడ్డు, బస్టాండ్ ఎగువ ప్రాంతం నుంచి వచ్చే మురుగు నీరు, వర్షపు నీరు, బయటకు వెళ్లే సరైన కాల్వలు లేక, ఉన్న డ్రైన్లు ఆక్రమణలతో కుచించుకు పోవడం వంటి పరిణామాలతో వరద నీరు నేరుగా రోడ్డుపై ప్రవహించడం వల్ల జన జీవనానికి అంతరాయం ఏర్పడింది. జ్యోతి ప్లాజా నుంచి ఆర్ టి సి బస్టాండ్, సాగర్ హెూటల్ సెంటర్, తులసిరామ్ సెంటర్, అద్దంకి బస్టాండ్ వరకు చెరువును తలపించేలా వర్షపు నీటితో మునిగిపోయాయి. వర్షపు నీరు షాపుల్లోకి చేరడం వల్ల రోడ్డుకు ఇరువైపులా దుకాణాల యజమానులు తలుపులు తెరవని పరిస్థితి.

డ్రైనేజి వ్యవస్థను పటిష్టం చేయాలి

సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు

ఎంతో చరిత్ర కలిగిన ఒంగోలు నగరం ఆ స్థాయిలో అభివద్ధికి నోచుకోక పోవడం విచారకరం. రహదారులు, సైడు కాల్వలు ఆఖరికి ఫుట్‌పాత్‌లు కూడా ఆక్రమణలకు గురవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్మార్ట్ సిటీ, అమత పట్టణ పథకాల కిందనూ డ్రైనేజీ సమస్య పరిష్కారం కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. సహజసిద్ధంగా నగరం కొండ ప్రాంతంగా ఉండటంతో కొండల నుంచి వచ్చే వర్షపు నీటిని పోతురాజు కాలువకు అనుసంధానం చేసేలా ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉంది.

టంగుటూరులో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

జలమయమైన ఒంగోలులోని ఇందిరాకాలనీ, ఇంట్లోకి వెళ్లిన వర్షపునీటిని బయటకు తోడేస్తున్న వ్యక్తి

ఒంగోలు, బస్టాండ్ సెంటర్‌లో జలమయమైన రోడ్డు

సిఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

- నల్ల బర్లీ కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని వినతి
- సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

అమరావతిలో సిఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలు, రైతుల అవసరాలకు అనుగుణంగా ముందు చూపుతో అభివృద్ధి పనులు చేస్తున్న తీరు పట్ల సీఎం చంద్రబాబు ఎంఎల్ఎ ఏలూరికి అభినందనలు తెలిపారు. ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలు, మౌలిక వసతుల అభివృద్ధి ప్రతిపాదనలు సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. దేశ చరిత్రలో ఎక్కడ ఎన్నడూ లేని విధంగా కష్టాల్లో ఉన్న నల్లబర్లీ పొగాకు రైతులకు భరోసా కల్పిస్తూ ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు. ఇంకా రైతుల వద్ద నిల్వ ఉన్న పొగాకు కూడా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

చంద్రబాబుతో ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం

రాష్ట్రంలో ప్రతి రైతు పంటకు గ్యారంటీ లభించేలా సీఎం కృషి చేస్తున్నారని ఎంఎల్ఎ పేర్కొన్నారు. 'బర్లీ పొగాకు రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించడం రైతు కుటుంబాలకు ఊరట ఇచ్చింది. ఇది ప్రభుత్వ రైతు సంక్షేమానికి అంకితభావానికి నిదర్శనం' అని అన్నారు. చీరాల నుంచి మోటుపల్లి వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ రోడ్డు పూర్తయితే తీర ప్రాంత పర్యాటక అభివృద్ధికి, మత్స్యకారుల రవాణాకు, వ్యాపారానికి ఊతమిస్తుందని తెలిపారు. మండలంలోని కొలలపూడి, వలపర్ల, బొల్లాపల్లి గ్రామాలు, చిన్నగంజాం మండలంలోని కడవకుదురు, రాజుబంగారుపాలెం, ఇంకొల్లు మండలంలోని కొణికి గ్రామాల్లో 33 కెవి సబ్ స్టేషన్లు నిర్మించాలని కోరారు. విద్యుత్ సరఫరా సమస్యలు అధికంగా ఉన్న ఈ ప్రాంతాల్లో సబ్‌స్టేషన్లు ఏర్పడితే గ్రామీణ విద్యుత్ స్థిరత్వం పెరుగుతుందని వివరించారు. ఇంకొల్లు, మార్టూరు, పర్చూరు మండల కేంద్రాల్లో ఆటో నగర్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. యువత ఎక్కువగా చేతివృత్తులపై ఆధారపడి ఉన్నందున పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. మార్టూరు, యద్దనపూడి మండలాలను మార్టూరు సర్కిల్ పరిధిలోకి, ఇంకొల్లు, చిన్నగంజాం మండలాలను ఇంకొల్లు సర్కిల్ పరిధిలోకి, పర్చూరు, కారంచేడు పోలీసు స్టేషన్లను కలిపి పర్చూరు సర్కిల్‌గా ఏర్పాటు చేయాలని సూచించారు. బకింగ్‌హాం కాలువను అంతర్గత జలమార్గంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే రవాణా, పర్యాటకం, నీటిపారుదల రంగాలకు పెద్ద ఊతమవుతుందని తెలిపారు. మార్టూరు మండలం నాగరాజుపల్లిలోని ఎపిఐఐసి పార్క్ సమీపంలో చెరువు అభివృద్ధి చేసి ఎంఎస్ఎంఈ పార్క్‌కు అనుసంధానం చేయాలని కోరారు. మార్టూరు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని మూడు మండలాలు బాపట్ల రెవెన్యూ డివిజన్, మూడు మండలాలు చీరాల రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్నందున పరిపాలనా ఇబ్బందులు వస్తున్నాయని వివరించారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 11 పేద కుటుంబాలకు సిఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించాలని కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి కమ్యూనిటీ హాల్స్, అంబేద్కర్ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సూచించారు. ఆరు మండల కేంద్రాల్లో అంబేద్కర్ భవనాలు నిర్మిస్తే సామాజిక సమతా వేదికలుగా ఉపయోగపడతాయని అన్నారు. నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు గుంటూరు ఛానల్ పొడిగింపుకు 51 ఎకరాల భూసేకరణ నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రావెల్ రోడ్ల నిర్వహణ లేకపోవడంతో పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రావెల్ రోడ్ల మరమ్మత్తులకు తక్షణ నిధులు విడుదల చేయాలని కోరారు. 5వేల ఎకరాల ఈనాం, ఎస్టేట్ భూముల సమస్య దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉందని, పరిష్కారానికి అడుగులు పడ్డాయని, సమస్యకు తక్షణ పరిష్కారం చూపించాలని సీఎంకు విన్నవించినట్లు తెలిపారు.

మాట్లాడుతున్న సిజిఆర్ఎఫ్ ఛైర్మన్ విక్టర్ ఇమ్మానియేల్

సమస్యకు వెంటనే పరిష్కారం

ప్రజాశక్తి - వేటపాలెం

సిజిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యుత్ అదాలత్ అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. సిజిఆర్ఎఫ్ ఛైర్మన్ విక్టర్ ఇమ్మానియేల్, విద్యుత్ శాఖ ఎస్ఇ, అధికారులు హాజరయ్యారు. చీరాల డిఇ కె జాన్ థామస్ అధ్యక్షత వహించారు. ప్రజలు తరలివచ్చి తమ సమస్యలు వివరించారు. బిల్లింగ్ లోపాలు, ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు, మీటర్ మార్పులు, కనెక్షన్ ఆలస్యాలు వంటి ఫిర్యాదులు వినిపించారు. అధికారుల సమక్షంలోనే విచారణ చేశారు. సిజిఆర్ఎఫ్ ఛైర్మన్ విక్టర్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు ఆలస్యం కాకుండా పరిష్కరించడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ వేదిక ప్రజలకు హక్కుల పరిరక్షణకు ఉపయోగపడాలి అన్నారు. ఎఇ కె జాన్ థామస్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

చెరువును తలపిస్తున్న పొలాలు

ప్రజాశక్తి - పర్చూరు

రుతు పవనాలకు తోడుగా అల్పపీడన ద్రోణి ప్రభావంతో పర్చూరులో బుధవారం నుంచి జోరుగా వర్షం కురుస్తుంది. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీటితో నిలిచాయి. సాగు కోసం దుక్కి దున్ని ఉన్న పొలాల్లో వర్షం నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కలుపు విపరీతంగా పెరిగి కలుపు తీయ్యడానికి రైతుకు ఆర్థికంగా భారంగా మారే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు అంటున్నారు. పొలాలు ఆరే లోపు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పొలాలు దున్నడానికి వీలు పడక పోతుండడంతో కలుపు పెరిగిపోతున్నదని వాపుతున్నారు. మళ్లీ రెండు, మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రబీ వ్యవసాయ సీజన్ పంటలు సాగు చేయడానికి అంకులంగా ఉంటుందో లేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఫ్యాను బహుకరిస్తున్న దృశ్యం

అంగన్వాడీకి ఫ్యాన్ బహూకరణ

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని కామేపల్లి బీసీ అంగన్వాడీ కేంద్రానికి ఉపసర్పంచ్ గమిడి వెంకటరావు రు.2500 విలువైన సీలింగ్ ఫ్యాన్ బుధవారం బహుకరించారు. గతంలో తాను సందర్శించినప్పుడు అక్కడ చిన్నారుల ఆట, పాటలు, విద్యా బుద్ధులు పరిశీలించి సంతృప్తి కలిగిందని తెలిపారు. అందుకు సీలింగ్ ఫ్యాన్ బహుకరించినట్లు తెలిపారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ డి సుధ, సూపర్ వైజర్లు ప్రమీల, సుస్మారాణి, అంగన్వాడి కార్యకర్త శ్రీ లక్ష్మి, పిల్లల తల్లిదండ్రులకు వెంకటరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

వెటర్నరీ అటెండర్ మృతి

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని వెల్లలచెరువుకు చెందిన షేక్ ఖాసిం (58) వెల్లలచెరువు గ్రామంలో వెటర్నరీ అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆరోగ్యం సరిగా లేనందున బుధవారం ఉదయం చికిత్స కోసం నరసరావుపేట వెళుతుండగా మార్గ మధ్యలోనే మృతి చెందాడు. గ్రామంలో ఖాసిం అందరికీ మంచి సహచరుడుగా ఉండటంతో గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

షేక్ ఖాశిం (58)

మద్యం మత్తులో పెట్రోలు బంకు సిబ్బందిపై దాడి

ప్రజాశక్తి - వేటపాలెం

పోలీసు విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఎఆర్ కానిస్టేబుల్ గోపికృష్ణ ప్రవర్తన తలకిందులు చేసింది. బుధవారం తెల్లవారు జామున మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ 216 జాతీయ రహదారి ప్రక్కనే ఇటీవల నూతనంగా ప్రారంభమైన పెట్రోల్ బంక్‌లో ఆయన మద్యం మత్తులో చేసిన దౌర్జన్యం స్థానికులను దిగ్భ్రాంతికి గురిచేసింది. పెట్రోల్ బంక్ సిబ్బందిపై తాను పోలీసునని, తనను ఎవరు అడుగుతారు? డిపార్ట్మెంట్ అంటూ అహంకారపు రాగం ఎత్తాడు. పెట్రోలు బంకు సిబ్బందిలో పనిచేసుకునే యువకునిపై దాడి చేశాడు. అడ్డుకునే ప్రయత్నం చేయగానే గోపికృష్ణ అక్కడి సామగ్రి ధ్వంసం చేశాడు. మరింత అల్లకల్లోలం సృష్టించాడు. గోపికృష్ణ బాపట్లలో జాతీయ రహదారిపై మొబైల్ విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది విధి నిర్వర్తించాల్సిన వ్యక్తి విరుద్ధంగా ప్రవర్తించడం విమర్శలకు కారణమవుతుంది. చల్లారెడ్డిపాలెం పంచాయతీ బచ్చులవారి పాలెంకు చెందిన వ్యక్తి. తన స్వగ్రామం వద్దే చట్టాన్ని తానే ఉల్లంఘించడం మరింత వ్యంగ్యంగా మారింది. ఈ దృశ్యాలన్నీ సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి.

దాడి చేస్తున్న ఎఆర్ కానిస్టేబుల్ గోపికృష్ణ

సోషల్ మీడియాలో సైతం హల్చల్ చేస్తున్నాయి. ఇలాంటి సంఘటనలు కేవలం వ్యక్తిగత మానసిక స్థితిని మాత్రమే కాదు. మొత్తం పోలీసు వ్యవస్థ ప్రతిష్ఠ దెబ్బతీస్తున్నాయి. అతని మద్యం మత్తు పోలీసు వ్యవస్థకు అపకీర్తి పాల్పేస్తుంది. ప్రజల భద్రతకోసం విధులు నిర్వర్తించే వ్యక్తి చేత ప్రజలకే భయం కలిగించడం అత్యంత విచారకరం. పోలీసు అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం అవసరం. తాను పోలీసునని చెప్పుకొని మద్యం మత్తులో వీరంగం సృష్టిస్తే అది కేవలం విధి విరోధం కాదు. ఇలాంటి ఘటనలపై విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మార్టూరు సమీపంలోని జొన్నతాళి గ్రామానికి చెందిన శివరాత్రి హనుమంతరావు (62) రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో కుటుంబ సభ్యులు చిలకలూరిపేటలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు. బుధవారం తెల్లవారు జామున బహిర్భూమికని బయటకు వెళ్లిన ఆయన ఇటీవల చిలకలూరిపేట మీదుగా నూతనంగా నిర్మించిన ఎడ్లపాడు ఫ్లై ఓవర్ బైపాస్ మీదుగా నడుచుకుంటూ వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు ప్రమాదాన్ని గుర్తించి ఎడ్లపాడు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ శివరామకృష్ణ ఘటన స్థలాన్ని పరిశీలించి గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందినట్లు కేసు నమోదు చేశారు. మృతుని ఫోటో సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడంతో జొన్నతాళిలోని మృతుని బంధువులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. హాస్పిటల్ నుండి బయటకు వెళ్లిన హనుమంతరావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో జొన్నతాళి యాదవ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

దేవాదాయ ఇఒపై సస్పెన్షన్ వేటు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని నూజిల్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి ఇఒగా గతంలో పనిచేసిన మీనిశెట్టి శ్రీనివాసరావు పై సస్పెన్షన్ వేటు పడింది. గతంలో కొంతకాలం ఆయన శ్రీ రాజరాజేశ్వరి స్వామి దేవాలయానికి ఈవోగా పనిచేశాడు. ఈ ఆలయానికి సంబంధించి(12-10-2024) దసరా ఉత్సవాల నిర్వహణలో అర్చక స్వాములు సెమీ పూజ గ్రామోత్సవం జరిపినట్లు ఇచ్చిన నివేదిక వాస్తవం కాదన్న సమాచారంతో దేవాదాయ శాఖ కమిషనర్ మీనిశెట్టి శ్రీనివాసరావును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దేవాలయ వంశపారక ధర్మకర్తలు, స్వచ్ఛ వాచకులు గ్రామంలో గత సంవత్సరం సెమీ పూజ గ్రామోత్సవం జరగలేదని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరావు ఇచ్చిన లేఖలో వాస్తవం లేదని భావించి, ఉన్నతాధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీనివాసరావును విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనితోపాటు దేవుడి పేరుతో ఉన్న భూములను ఆక్రమణదారులకు అప్పగించే విధంగా శ్రీనివాసరావు వ్యవహరించిన తీరు, మరికొన్ని అంశాలపై వివరణ కోరుతూ, కమిషనర్ నుండి ఉత్తర్వులు జారీ అయినట్లు తెలిసింది.

పంచరామాలకు ప్రత్యేక బస్సు సేవలు

ప్రజాశక్తి - బాపట్ల

పవిత్ర కార్తీక మాసం సందర్భంగా ఎపిఎస్ఆర్టీసీ బాపట్ల డిపో నుండి కార్తీక సోమవారం ఒక రోజునే ఐదు పంచారామాల సందర్శనకు ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేసినట్లు ఆర్టిసి డిపో మేనేజర్ ఎస్ గురవారెడ్డి బుధవారం తెలిపారు. సామర్లకోట, ద్రాక్షారామం, పాలకొల్లు, భీమవరం, అమరావతి శైవ క్షేత్రాల సందర్శనకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్తీక ఆదివారాలు అక్టోబర్ 26, నవంబర్ 2, 9, 16 తేదీల్లో బాపట్ల నుండి సూపర్ లగ్జరీ బస్సు రాత్రి 8గంటలకు బయలు దేరి సోమవారం పంచారామ శివాలయాలు సందర్శించి తిరిగి అదే రోజు రాత్రికి బాపట్ల చేరుకుంటుందని అన్నారు. పెద్దలకు రూ.1380, పిల్లలకు రూ.1020 ఛార్జీలు నిర్ణయించినట్లు తెలిపారు. 35 మంది యాత్రికులకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో సీట్లు ముందస్తుగా రిజర్వు చేసుకోవచ్చని అన్నారు. ఆసక్తి గల పర్యాటకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు డిపోలో సంప్రదించాలని కోరారు.

అద్దంకి : కార్తీక మాసం సందర్భంగా రాష్ట్ర రవాణా సంస్థ ఆధ్వర్యంలో అద్దంకి డిపో నుండి కార్తీక సోమవారం ఒక రోజులోనే పంచరామాలు సామర్లకోట, ద్రాక్షారామం, భీమవరం, అమరావతిలోని శైవ క్షేత్రాల దర్శనార్థం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్టీసీ డిపో మేనేజర్ తెలిపారు. కార్తీక ఆదివారాలు అక్టోబర్ 26, నవంబర్ 2, 9, 16 తేదీల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 4న అద్దంకి నుండి సూపర్ లగ్జరీ బస్సులు రాత్రి 9 గంటలకు బయలుదేరి సోమవారం పంచరామ శివాలయాలు దర్శనం చేసుకుని తిరిగి అదే రోజు రాత్రికి అద్దంకి వచ్చే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. ఒక్కొక్కరికి పెద్దలకు రూ.2 వేలు, పిల్లలకు రూ.1100 టిక్కెట్ ధర నిర్ణయించినట్లు తెలిపారు. 35 మంది భక్తులు ఒక గ్రూపుగా ఉంటే ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి
గురువారం 23 అక్టోబర్ 2025

అధిక వర్షాలు కురుస్తున్న దృశ్యం

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా కురుస్తున్న అధిక వర్షాలకు తహశీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహశీల్దారు ఎస్‌వి శ్రీనివాసరావు తెలిపారు. 24 గంటలు పర్యవేక్షిస్తూ సిబ్బందితోపాటు వీఆర్‌ఒలు అందుబాటులో ఉంటారని తెలిపారు. వర్షాలు తగ్గేవరకు పరిస్థితి పర్యవేక్షిస్తూ సిబ్బందిని ప్రణాళిక ప్రకారం విధులు నిర్వహించేలా ఏర్పాటు చేశారు.

ఆలయ పరిసరాలు శుభ్రం చేస్తున్న దృశ్యం

భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని మణికేశ్వరంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయం వద్ద టిడిపి నేత కరిముల్లా, ఆలయ ఇఒ వాసు అభివృద్ధి పనులు చేపట్టారు. ఆలయం ముందు భాగంలో భక్తుల నడక దారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా జెసిబితో చదును చేయించారు. ఆలయ పరిసరాల్లో వాహనాల పార్కింగ్ దగ్గర ఉన్న చిల్లచెట్లు, మెరక ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. భక్తులు స్నాన ఘాట్ వద్దకు సులువుగా చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో టిడిపి నేతలు అశోక్, ఆదినారాయణ, బలరామిరెడ్డి, మౌలాలి, మస్తాన్‌వలి, అబ్దుల్లా, రామయ్య ఉన్నారు.

అద్దేపల్లిలో స్వైర విహారం చేస్తున్న పందులు

పందులతో పారిశుధ్యం అధ్వానం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పేరుకు పోయిన పారిశుధ్యానికి భట్టిప్రోలు నిదర్శనం. ఎక్కడికక్కడ చెత్తా చెదారం పేరుకుపోయి మురుగు కాలువలు పారే పరిస్థితులు లేక గ్రామంలో దుర్వాసన వెదజల్లుతుంది. పంచాయతీ అధికారులు పారిశుధ్య నిర్మూలనకు ఉన్న సిబ్బంది తోనే పనులు చేయిస్తూ ఉంటారు. మేజరు పంచాయతీగా ఉన్న భట్టిప్రోలులో ఈపాటికే ఉన్న సిబ్బంది చాలక గ్రామంలో వివిధ వీధులు పారిశుధ్యానికి నోచుకోవడం లేదు. ప్రధాన రహదారులు తప్ప మిగిలిన వీధులు శుభ్రపర్చే పరిస్థితి లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి తరుణంలో పదుల సంఖ్యలో పందులు సంచరిస్తూ వ్యర్థాల గుట్టలు కదిలిస్తూ దుర్వాసన వెదజల్లుతుండటంతో గ్రామస్తులకు తీవ్ర అంతరాయంగా మారాయి. కురుస్తున్న వర్షాలకు చెత్తా చెదారం రోడ్లపై పేరుకుపోయి మరింత అనారోగ్యానికి గురి చేస్తుందని వాపోతున్నారు. గ్రామంలో దోమలు వృద్ధి చెంది అంటువ్యాధులకు నిలయంగా మారగా క్యూ లెక్స్ దోమల కారణంగా పైలేరియా వ్యాధికి అనేక మంది గురై ఉన్నారు. పారిశుధ్య లోపంతో గ్రామంలో దోమలు పెరిగి విష జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో సంబంధిత పంచాయతీ అధికారులు దృష్టి సారించి పారిశుధ్యం మెరుగు పర్చాలని, పందుల స్వైర విహారాన్ని అరికట్టి మెదడు వాపు వంటి వ్యాధుల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కోస్తాకు పొంచి ఉన్న అతి భారీ వర్షాలు

మంత్రి అనగాని సత్యప్రసాద్ హెచ్చరిక

ప్రజాశక్తి - రేపల్లె

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారడంతో మేఘాలు కమ్ముకుంటున్నాయి. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ హెచ్చరించారు. ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరించ వద్దన్నారు. వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండి అవసరం లేకుండా బయటకు వెళ్లకూడదని సూచించారు. వాయుగుండం ప్రభావంతో దక్షిణ కోస్తా తీరం వెంట గంటకు 35నుండి 55 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందనే హెచ్చరికల నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దని ఆదేశించారు. రాష్ట్రంలోని వివి జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. వచ్చే రెండు, మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని

మంత్రి అనగాని సత్యప్రసాద్

చెప్పారు. ప్రజలు చెట్ల క్రింద, పెద్ద హోర్డింగ్స్ వద్ద ఉండరాదని అన్నారు. పాడుబడిన భవనాలు, విద్యుత్ తీగలు, చెట్ల దగ్గర ఉండకుండా జాగ్రత్తపడాలని సూచించారు. వాగులు, వంకలు, చెరువులు, నదులు, నీటి గుంటల వద్దకు వెళ్లవద్దని అన్నారు. రోడ్లపై నీరు ప్రవహిస్తున్నప్పుడు బైక్‌లు లేదా కార్లతో దాటరాదని హెచ్చరించారు. వర్షాల నేపథ్యంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎక్కడైనా చెట్లు కూలి, విద్యుత్ తీగలు తెగి, వాగులు పొంగిన ఘటనలు జరిగితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

ఆర్‌ఓగా ఈపురిపాలెం హై స్కూల్ హెచ్‌ఎం సుబ్బారావు

ప్రజాశక్తి - చీరాల

కొత్తపేట పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని వేటపాలెం ఎంపిడిఒ రాజేష్ సూచించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సిబ్బందితో ఆయన బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈనెల 23 నుండి 25 వరకు పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని చెప్పారు. పంచాయతీ ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఈపురుపాలెం బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎవి సుబ్బారావు, ఎఆర్‌ఓగా డి నారాయణను నియమించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లుతో పాటుగా సిబ్బందికి ఎన్నికల విధానం, నిబంధనలు, ఆచరణలో పాటించాల్సిన మార్గదర్శకాలపై సూచనలు చేశారు.

సర్పంచ్ పదవి జనరల్‌కు కేటాయింపు

కొత్తపేట పంచాయతీ సర్పంచి, వార్డులకు రిజర్వేషన్లు జిల్లా ఎన్నికల అధికారి విడుదల చేశారు. ఆ వివరాలను ఎంపిడిఒ మేడబలిమి రాజేష్ బాబు విలేకరులకు తెలిపారు. సర్పంచ్ పదవి జనరల్‌కు కేటాయించారు. గ్రామంలో 16 వార్డులు ఉన్నాయి. 1, 2 వార్డులు జనరల్ మహిళ, 3, 4 వార్డులు జనరల్, 5వ వార్డు బీసీ జనరల్, 6వ వార్డు ఎస్సీ మహిళ, 7వ

మాట్లాడుతున్న ఎన్నికల సహాయ అధికారి రాజేష్

వార్డు ఎస్సీ జనరల్, 8వ వార్డు జనరల్, 9వ వార్డు జనరల్ మహిళ, 10వ వార్డు జనరల్ మహిళ, 11వ వార్డు బీసీ జనరల్, 12వ వార్డు జనరల్, 13, 14వ వార్డులు బీసీ మహిళ, 15వ వార్డు బీసీ జనరల్, 16వ వార్డు ఎస్టీ మహిళకు కేటాయించారు. గ్రామ స్థాయి ప్రజాప్రతినిధుల ఎంపికలో సామాజిక సమతుల్యం కాపాడేందుకు ఈ రిజర్వేషన్లను ఉన్నతాధికారులు జారీ చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున అధికారులెవరు ఎన్నికల క్యాంపెయిన్లలో పాల్గొనకూడదని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు ఉల్లంఘించిన వారిపై ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ యుడిసి మస్తాన్, శ్రీధర్, పంచాయితీ కార్యదర్శులు టి వెంకటేశ్వర్‌రావు, మాల్యాద్రిరావు, చక్రవర్తి పాల్గొన్నారు.

రాజకీయ ప్రాధాన్యతతో ఎన్నికల ఉత్కంఠ

ప్రజాశక్తి - చీరాల

ఏళ్ల తరబడి ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న కొత్తపేట పంచాయతీ వాసుల కల నెరవేరింది. పంచాయతీ ఎన్నికలకు కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అధికారులు ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేశారు. నేటి నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో ఆశావహులు నామినేషన్ పత్రాలు సమర్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అభ్యర్థులు నామినేషన్ల దాఖలు చేసేందుకు పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గదిని ఏర్పాటు చేసి నామినేషన్లు స్వీకరించేందుకు ఏర్పాట్లు చేశారు. కోర్టు తీర్పుతో అభ్యర్థులు అందరిలో ఒక్కసారిగా ఉత్సాహం నెలకొంది. ఈ తరుణంలో ఇప్పటి వరకు రిజర్వేషన్ ఎవరికి వర్తిస్తుందోనని కమ్యూనిటీ పరంగా ఎదురు చూసిన అభ్యర్థులకు ఒక్కసారిగా కొత్తపేట పంచాయతీ సర్పంచి పదవి ఓసి జనరల్‌కు కేటాయించారు. దీంతో ఏ సామాజిక వర్గానికి చెందినవారైనా పోటీ చేసేందుకు వీలుండటంతో నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థుల జాబితా గతంలో కన్నా పెరిగే అవకాశం లేకపోలేదు. గతంలో కొత్తపేట సర్పంచిగా గెలిచిన చుండూరు వాసు ప్రస్తుతం ఆ పంచాయతీ ఎన్నికలకు ప్రధాన

ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపిడిఒ రాజేష్

అభ్యర్థి అవుతారనే ప్రచారం ఉంది. అధికార పార్టీలోని కూటమి అభ్యర్థులు ఈపాటికే ఎన్నికల కసరత్తు చేసి నామినేషన్లను సిద్ధం చేశారు. వైసీపీ అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు అదే పనిలో నిమగ్నం అయ్యారు. కొత్తపేట పంచాయతీ ఎన్నికలు 1 సర్పంచి 16 వార్డుల పరిధిలో 11574 మంది ఓటర్లు ఉన్నారు. అందులో స్త్రీల ఓట్లు 5919, పురుషులు 5654, ఒక్కరు ఇతరులు ఉన్నాయి. ఎన్నికలకు 32 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలు ప్రక్రియ మొదలు కావడంతో అభ్యర్థులు అందరూ ఓటర్లను ఆకట్టుకునే దిశగా ఆశావహులు పావులు కదుపుతున్నారు.

బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ జానకి అమరవర్ధన్

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి - కొల్లూరు

గ్రామీణ ప్రాంతాల్లో ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి విద్యా బోధన అందించడం అభినందనీయమని ఎస్ఐ జానకి అమరవర్ధన్ అన్నారు. ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత కుమారి రాజన్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. చదువు తోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.

వాహనం ఢీ కొని యువకుడు మృతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

జాతీయ రహదారిపై ద్విచక్రంతో వెళుతున్న యువకుడిని వేగంగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిన ఘటనలో యువకుడు మృతి చెందిన ఘటన బుధవారం ఓలేరు వద్ద చోటు చేసుకున్నట్లు ఎస్ఐ ఎం శివయ్య తెలిపారు. రేపల్లె మండలం బేతపూడికి చెందిన ఆలూరి మహేష్ బాబు (28) ఈ నెల 21న అమర్తలూరులో తన ఎపి 07 డిడబ్ల్యు 9907 నంబర్ గల మోటారు బైకుపై బయలుదేరి బేతపూడి గ్రామం వెళ్ళుతున్నాడు. మార్గమధ్యంలో ఓలేరు శివారు సేరు శ్రీను ప్లాట్లు ఎదురుగా గుర్తుతెలియని వాహనం అతివేగంగా వచ్చి ఢీ కొనడంతో బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి ఆలూరి రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శానిటరీ ఇన్స్‌పెక్టర్‌కు కమిషనర్‌గా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి - రేపల్లె

రామచంద్రరావు

స్థానిక మునిసిపల్ శానిటరి ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న ఆకురాతి రామచంద్రరావు మునిసిపల్ కమీషనర్‌గా పదోన్నతి పొందారు. ఆయన గతంలో తెనాలి, చిలకలూరిపేట, వినుకొండలో ఎక్కువ కాలం శానిటరి ఇన్స్‌పెక్టర్‌గా పనిచేశారు. ఆయన పనిచేసిన ప్రతి చోటా కలెక్టర్ అవార్డుతో పాటు వివిధ రంగాల అవార్డులు పొంది ప్రజలు, అధికారులు, నాయకుల మన్ననలు పొందారు. రేపల్లె వచ్చిన అనతి కాలంలోనే పారిశుధ్యం మెరుగు పర్చడం, సేవా కార్యక్రమాలు చేయడంలో తనదైన ముద్ర వేసుకున్నారు. తెనాలి, రేపల్లె మునిసిపల్ ఉద్యోగులను వివిధ పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లటంలో ఆయన ముందు ఉండేవారు. రాష్ట్ర శానిటరి ఇన్స్‌పెక్టర్ల అసోసియేషన్లో గత 20ఏళ్ల నుండి కీలకంగా ఉంటూ ప్రస్తుతం అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్నారు.

వేలం నిర్వహిస్తున్న ఎంపిడిఒ బి వరాధిని

బహిరంగ వేలం

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని ధర్మవరంలో చిన్న చెరువులో చేపలు వేసి పెంచి పట్టుకునే హక్కుకు సంబంధించి బహిరంగ వేలం ఎంపిడిఒ బి వరాధిని ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. వేలంలో రూ.1.50లక్షలు ధరావత్తు చెల్లించి ఐదుగురు పాటలో పాల్గొన్నారు. కలవకూరుకు చెందిన తన్నీరు చిరంజీవి పాటను దక్కించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి చావల కళ్యాణి, డిప్యూటీ ఎంపిడిఒ ఎం మస్తాన్‌వలి, పంచాయతీ కార్యదర్శి పల్లా నాగేశ్వరరావు, చాగంటి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

పిల్లల దత్తతలో నిర్లక్ష్యంపై విచారణ

పొంతన లేని సమాధానాలపై ఆగ్రహం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పిల్లలను దత్తత ఇచ్చే విషయంలో జిల్లా బాలల సంక్షేమ కమిటీలపై వచ్చిన ఆరోపణలపై అధికారులు విచారణ చేపట్టారు. జువైనల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ చీఫ్ సూపరింటెండెంట్ రామ్ మనోహర్, సూపరింటెండెంట్ రామ్ మోహన్ రెడ్డి ఒంగోలు, బాపట్ల జిల్లాలోని శిశు గృహలలో పిల్లల ఎల్‌ఎఫ్‌ఏ పెండెన్సీపై సిడబ్ల్యుసి ఛైర్మన్ వి.రామాంజనేయులును అడగగా పొంతన లేని సమాధానాలు ఇవ్వటంతో అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వి.రామాంజనేయులు పనిలో లోపాలు గుర్తించిన అధికారులు అతనిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఒంగోలు, బాపట్ల జిల్లాల డిసిపిఒలతో సిడబ్ల్యుసి పనితీరుపై చర్చించారు. బాలల సంక్షేమ అధికారుల వద్ద నుంచి రామాంజనేయులుపై నివేదికలు తెప్పించారు.

బాలుడికి ఆసరా

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

భారీ వర్షం కారణంగా విలవిలలాడిన ఓ బాలుడి పట్ల స్వచ్ఛంద సంస్థ, పోలీసులు మానవతను చాటిన ఉదంతం ఒంగోలు పట్టణంలో చోటుచేసుకుంది. బుధవారం మంగమ్మ కాలేజీ సమీపంలో నేషనల్ హైవేపై డివైడర్‌పై తడిసి వణుకుతూ ఏడుస్తున్న పది సంవత్సరాల బాలుడిని పేర్నమిట్టకు చెందిన లారీ డ్రైవర్ దండేలా కోటేశ్వరరావు గమనించి తన వద్దకు తీసుకుని సంరక్షణ కల్పించారు. ఈ విషయం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి.సాగర్‌కు తెలియగానే వెంటనే ఆయన సంఘటనా స్థలానికి చేరుకుని బాలుడికి దుస్తులు, ఆహారం అందించారు. తన పేరు పొన్నం శామ్యూల్, తండ్రి ఆది, స్వస్థలం వేటపాలెం అని బాలుడు చెప్పాడు. అంతకు మించి వివరాలు వ్యక్తం చేయలేదు. సాగర్ ఈ విషయం జిల్లా బాలల సంరక్షణ అధికారి పి.దినేష్ కుమార్, సీఐ టి.విజయ్ కృష్ణ దృష్టికి తీసుకెళ్లగా, అధికారులు స్పందించి బాలుడిని బాపట్ల జిల్లా వేటపాలెం ఎయిమ్స్ బాలల సేవా హోమ్‌లో ఆశ్రయం కల్పించారు.

బాలుడిని సిఐ వద్ద హాజరుపరిచిన బివి సాగర్

చెరువులు తెగిపోకుండా చర్యలు

కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో భారీ వర్షాల వల్ల ఇరిగేషన్ చెరువులు తెగిపోకుండా పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో భారీ వర్షాలు, ఎరువుల నిల్వలు, గృహనిర్మా ణం, స్వామిత్వ సర్వే తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కోస్తాతీర ప్రాంతాల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.తీర ప్రాంత మండల అధికారులు గ్రామాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనాలు వేస్తూ జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రామాల్లో మైనర్ ఇరిగేషన్ చెరువుల వద్ద గ్రామ స్థాయి అధికారులను ఏర్పాటు చేయాలని చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తీర ప్రాంతాలకు చెందిన 42 మంది జాలర్లు సముద్రంలో వేటకు వెళ్లారని వారిని సురక్షితంగా తిరిగి వారి ఇంటికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ చెప్పారు. భారీ వర్షాల సందర్భంగా అవసరమైన చోట పాఠశాలకు, అంగన్ వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించాలని ఆయన అధికారులకు చెప్పారు. జిల్లాలో ఎరువుల నిల్వల గురించి అధికారులు యాప్ లో అప్డేట్ చేయాలని,జిల్లాలో ఇ. పంట నమోదు నూరు శాతం శాతం పూర్తి చేయాలని చెప్పారు. జిల్లాలో స్వామిత్వ సర్వే పూర్తి చేయడంలో అధికారు లు వెనకబడి ఉన్నారని పద్ధతి మార్చుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని,జిల్లా సర్వే అధికారిని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆయన అన్నారు. జిల్లాలో గృహ నిర్మాణ శాఖ ద్వారా నిర్మించిన గృహాలను త్వరలో ప్రారంభించడానికి సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, వ్యవసాయ శాఖ ఏడిఏ అన్నపూర్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిరాజ్ దిబోరా పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు స్ఫూర్తి శంకరన్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ సర్వీసులో ఉన్న వారందరికీ విశ్రాంత ఐఎఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్ స్ఫూర్తిగా నిలిచారని కలెక్టర్ పి.రాజాబాబు కొనియాడారు. ఎస్ఆర్ శంకరన్ జయంతిని పురస్కరించుకొని బుధవారం ప్రకాశం భవనంలోని సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి కలెక్టర్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే ఎస్ఆర్ శంకరన్ ఐఎఎస్ అధికారిగా నియమితులై ఉత్తమ అడ్మినిస్ట్రేటర్ గా, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మానవతావాదిగా నిలిచారని కొనియాడారు. ఐఎఎస్ పదవికే వన్నెతెచ్చిన శంకరన్, ప్రభుత్వ సర్వీసులో ఉన్న వారందరికీ మార్గదర్శకంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. చిన ఓబులేసు, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, విపత్తుల నిర్వహణ శాఖ డిపిఎం మాధురి, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవి కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘన నివాళులర్పించిన కలెక్టర్

శంకరన్‌కు నివాళులర్పిస్తున్న బాపట్ల కలెక్టర్ వినోద్‌కుమార్

ఎస్.ఆర్ శంకరన్‌ను స్మరించుకోవాలి..

బాపట్ల జిల్లా : ఎస్.ఆర్.శంకరన్‌ను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో ఎస్.ఆర్. శంకరన్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి కలెక్టర్ నివాళు లర్పించారు. కార్యక్రమంలో బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, తాసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఆర్ ప్యాకేజీలో లోపాలు లేకుండా చర్యలు

అధికారులకు కలెక్టర్ రాజాబాబు ఆదేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

వెలిగొండ ప్రాజెక్టు పునరావాస, పునర్నిర్మాణ (ఆర్ అండ్ ఆర్) ప్యాకేజీ అమలులో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు సొరంగాల పనులు, నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ పై బుధవారం ప్రకాశం భవనంలో సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి ఆయన సమీక్షించారు. ఈ పనులలో పురోగతిని ప్రాజెక్ట్ ఎస్ఈ. అబూత్ అలీమ్ వివరించారు. మొత్తం 11 గ్రామాలకుగాను రెండు గ్రామాలలో పునరావాస ప్యాకేజీకి లబ్దిదారులను నిర్ధారించవలసి ఉందన్నారు. కలెక్టర్ స్పందిస్తూ నిర్వాసితులందరికీ పూర్తిస్థాయిలో న్యాయం జరగాలన్నది రాష్ట్ర ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. నిర్వాసితుల వద్ద ఎలాంటి డాక్యుమెంట్లు ఉన్నాయో, లబ్దిదారులుగా గుర్తించేందుకు ఇలాంటివి అవసరమో వారికి తెలియజేయడంతో పాటు ఈ మొత్తం ప్రక్రియను బహిరంగంగా నిర్వహించాలన్నారు. ఆ గ్రామాల ప్రజలతో ముఖాముఖి మాట్లాడాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కాలువలు, సొరంగాల పనులకు, పునరావాస ప్యాకేజీకి అవసరమైన నిధులపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ విషయాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని ఆయన తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తిచేసే క్రమంలో ఎలాంటి ఇబ్బంది ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివరామిరెడ్డి, సత్యనారాయణ, డిఈఈలు, ఏఈఈలు, డిప్యూటీ తహశీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

వాడరేవు-చిలకలూరిపేట జాతీయ రహదారి

నిర్మాణ పనులను పూర్తి చేయాలి..

కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వాడరేవు-చిలకలూరిపేట జాతీయ రహదారి 167 ఎ నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో జాతీయ రహదారులు, స్వదేశీ దర్శన్ 2.0, ఆక్వా పార్క్ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి 167 ఎ నిర్మాణ పనుల జాప్యంపై ఆయన జాతీయ రహదారి అధికారులను ఆరా తీశారు. సూర్యలంక బీచ్ అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం స్వదేశీ దర్శన్-2.0 కింద రూ.97.52 కోట్లు నిధులను విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సూర్యలంక బీచ్ అభివృద్ధి పనులను ఈ నెల 16వ తేదీ నుండి ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ పనులు ప్రారంభించకపోవడానికి గల కారణాలపై జిల్లా కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ పనులను ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచనలు చేశారు. సమావేశంలో జాతీయ రహదారుల డి ఈ శ్రీనివాసరావు, మత్స్యశాఖ డిడి గాలి దేవుడు, పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, అటవీ శాఖ అధికారి రవిశంకర్, వీక్షణ సమావేశం ద్వారా ఏపీటీడీసీ అధికారులు, బాపట్ల, రేపల్లె తహసీల్దార్లు పాల్గొన్నారు.

25 మందితో 'క్విక్ రెస్పాన్స్ టీమ్'

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

తుఫాను ప్రభావం తగ్గే వరకూ ఒంగోలు నగరపాలక సంస్థలో ప్రతి రోజూ రాత్రి ఇంజనీరింగ్ సెక్షన్ నుండి 10 మంది, శానిటేషన్ సెక్షన్ నుండి 15 మంది తో కూడిన 'క్విక్ రెస్పాన్స్ టీమ్'ను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. నగరంలో రాత్రి ఎక్కడ ఎలాంటి సమస్య ఏర్పడినా వెంటనే ఈ టీమ్ అక్కడికి వెళ్లి సమస్య పరిష్కరించే విధంగా వీరికి తగిన పరికరాలు, పనిముట్లు అందుబాటు లో ఉంచామన్నారు. రెండు జెసిబి యంత్రాలు, 4 పవర్ షాలు సిద్ధం చేశామని తెలిపారు. ఎక్కడ అయినా చెట్లు విరిగి పడినా, డ్రైనేజీ సమస్యలు ఏర్పడినా, ఈ టీమ్ సహాయం కోసం హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్.. 08592227766ను సంప్రదించాలన్నారు. 24 గంటలూ ఈ నెంబర్ అందుబాటులో ఉంటుందన్నారు. భారీ వర్షసూచనతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పురాతన గృహాలు, కూలిపోయే నిర్మాణాలు వల్ల ప్రాణనష్టం జరగవచ్చని, అలాంటి వాటిని వెంటనే ఖాళీ చేయాలని కోరారు.

'క్విక్ రెస్పాన్స్ టీమ్'కు సూచనలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

జిల్లావ్యాప్తంగా పోలీసు అమరవీరుల వారోత్సవాలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకుంటూ నిర్వహించే పోలీసు అమర వీరుల వారోత్సవాలు ఈ నెల 31వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధుల్లో నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. 21న పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపడం జరిగిందన్నారు. అక్టోబర్ 22 నుండి 30 వరకు అమరుల గ్రామ సందర్శన ఉంటుందన్నారు. పోలీసు అమరుల స్వగ్రామాలు, పట్టణాలు సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం. అమరులు చదివిన పాఠశాలల్లో వారి ఫోటోలు ఏర్పాటు చేయాలని సూచించడం, గ్రామంలోని రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు అమరుల పేర్లు పెట్టేలా గ్రామస్తులకు అవగాహన కల్పించడం చేస్తామన్నారు. 24 నుంచి 30 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించి.. 31న ప్రజల సహకారంతో జిల్లా వ్యాప్తంగా సమైక్యతా దినం పాటించడం. ఉదయం యూనిట్ రన్, సాయంత్రం క్యాండిల్ ర్యాలీతో పోలీసు అమర వీరుల వారోత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్లకు హోంమంత్రి వి.అనిత ఆదేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

భారీ వర్షాల దృష్ట్యా అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హోం మంత్రి వి.అనిత జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వర్ష ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ పి.రాజాబాబు, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. హోం మంత్రి మాట్లాడుతూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి విపత్కర పరిస్థితి ఎదురైనా తక్షణమే స్పందించేలా యంత్రాంగం మొత్తం సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్లకు హోం మంత్రి సూచించారు.

ప్రభావిత మండలాలకు అధికారుల నియామకం

అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ పి.రాజాబాబు ప్రత్యేకంగా సమీక్షించారు. తీరం వెంట ఉన్న వర్ష ప్రభావిత మండలాలకు జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి పర్యవేక్షణ బాధ్యతలను అప్పజెప్పారు. వర్షాలకు కూలిపోయే అవకాశం ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను, పాఠశాలలను గుర్తించి పిల్లలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యా శాఖాధికారి ఏ.కిరణ్‌కుమార్‌ను కలెక్టర్ ఆదేశించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ

ఒంగోలు సబర్బన్: భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు కోరారు. జిల్లాలో వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు తక్షణ స్పందన ఇవ్వడానికి జిల్లా పోలీసు శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కి, పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266కు సమాచారమివ్వాలన్నారు.

డిఆర్‌సికి రాజకీయ పార్టీలను ఆహ్వానించాలని వినతి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లా సమీక్ష మండలి సమావేశాలకు(డిఆర్‌సి) గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నేతలను ఆహ్వానించాలని కలెక్టర్ పి.రాజాబాబును పలు పార్టీల నేతలు కోరారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం కలెక్టర్‌ను పలు పార్టీల నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ విషయమై గుర్తింపు పొందిన కాంగ్రెస్ పార్టీ, సిపిఐ, ఆమ్ ఆద్మీ పార్టీ, బహుజన సమాజ్ పార్టీలకు చెందిన నాయకులు కలెక్టర్‌కు అర్జీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరామ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరిగినేని వెంకట నరసయ్య పాల్గొన్నారు.